నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
ఆదివారం నవంబర్ 03, 2024

నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలి

యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ కాశిబుగ్గ

ఉపాధ్యాయుల సమస్యలపై నిబద్ధతతో పని చేస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి శాసనమండలి సభ్యునిగా గెలిపించాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి పిలుపునిచ్చారు. శనివారం ఖిలా వరంగల్, యాకూబ్‌పురలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ



అధ్యాపకుల పక్షపాతిగా, పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే ప్రజా నాయకుడిగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడానికి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులంతా నవంబర్ ఆరవ తేదీ లోపు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిరంతరం పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతూ వచ్చాయని, ఇప్పటివరకు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్న యూటీఎఫ్ పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఉద్యోగులందరినీ ఏకం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు, కోశాధికారి ఎండీ రవూఫ్, నాయకులు కందగట్ల రమేష్, శ్రీనివాస్, చిలువేరు హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే సీఎం లక్ష్యం

- రైతుల పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్రంలో రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మోరిపిరాల, మైలారం గ్రామాల్లోని పత్తి మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తదుపరి ఐకెపి ఆధ్వర్యంలో తిర్మలాయపల్లి, రఘునాథపల్లి, గట్టికల్లు, సన్నూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరకు కష్టపడి పండించిన పంటను విక్రయించుకోవాలని హితబోధ చేశారు. ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ తప్పనిసరిగా ఇచ్చి మాట నిలబెట్టుకుంటుందని వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యాన్ని విక్రయించుకోవడానికి వచ్చా రైతులకు టార్పాలిన్స్, గోనె సంచులు ఇవ్వాలన్నారు. రైతులు కురుస్తున్న అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యాన్ని తడవకుండా చూసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు తరుగు పేరుతో రైతుల కష్టాన్ని దోచుకుంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు పత్తిని స్థానిక సీసీఐ కేంద్రాల్లో విక్రయించుకొని లాభసాటి ఆదాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఏఓ వీరభద్రం, ఏపీఎం కిరణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, వెంకన్న, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా రమేష్ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన జిల్లా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలు మండల కేంద్రంలో మాదాసి యాకూబ్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు జిల్లా కమిటీ సభ్యులు ఆరూరికుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతులకు కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజాజీవనం దెబ్బ తీస్తుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అక్కున చేర్చుకోవడంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ



చూపిస్తుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలను ఇలాంటి అనేక నినాదాలు ముందుకు తీసుకొచ్చిన తరుణంలో రాష్ట్రాల హక్కులను వారి అభిప్రాయాలను దెబ్బతిస్తుందని అన్నారు. వారీ వారీ రాష్ట్రాల హక్కుల భంగం కలిగించే వారి పైన తిరుగుబాటు అవుతుందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పక్షాన నిలబడకపోతే ఎర్రజెండా వారికి భరోసానిస్తూ అక్కున చేర్చుకుంటుందని అన్నారు. ఈ మహాసభలలో బాగంగా నూతన గ్రామ శాఖ ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కమిటీ కార్యదర్శిగా జిల్లా రమేష్,కార్యవర్గ సభ్యులుగా చిన్నపెల్లి కుమార్, మార్క కుమార్, మాదాసి యాకూబ్, పోడేటి దయాకర్‌ను ఎన్నుకున్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను హైస్కూల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతీయ హైస్కూల్‌లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి ఆవిష్క



రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని ఆయన కోరారు. విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. రాబోయే తరాలకు మనం విజ్ఞానాన్ని అందించే విధంగా ఉండాలే తప్ప మూఢనమ్మకాల పట్ల విశ్వాసాన్ని కలిగించేలా ఉండకూడదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 7న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి 28న జిల్లా స్థాయి, నవంబర్ 14, 15, 16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్‌పై పీడీయాక్ట్

నవతెలంగాణ-వరంగల్

రౌడీ షీటర్‌పై వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేసారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్‌పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జారీచేసిన



పీడీయాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం నిందితుడికి హుజురాబాద్ సబ్ జైల్లో అందజేసి చర్ల పల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు సెప్టెంబర్ నెల 13న మరో నిందితుడితో కలసి మీల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో అతి దారుణంగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో అరెస్ట్ చేసి జైలుకు తరలించగా, గతంలో తాడ్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్య కేసు, మరికొన్ని హత్యాయత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్లిన అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడిపై పిడి యాక్ట్ నమోదు చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

ఏడీఏ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం కన్నాయిగూడెం గ్రామంలో నకిలీ వరి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం అగ్రికల్చర్ ఏడీఏ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ.గఫూర్‌పాషా మాట్లాడుతూ కన్నాయిగూడెం గ్రామంలో 50 ఎకరాలలో 11మంది రైతులకు ఆమని సీడ్ కంపెనీ ఏజెంటు విత్తనాలు ఇవ్వడం జరిగిందని, విత్తనాలు 140రోజులకు పంట వస్తుందని చెప్పి రైతులతో ఒప్పంద పత్రం రాసుకొని విత్తనాలు ఇచ్చారని, పంట నాణ్యత సక్రమంగా రాక అనుకున్న కాలాని కంటే ముందే పంట రావడం వల్ల వర్షాలకు నేలమట్టం పడిపోయి పూర్తిగా పంట నష్టం పోవడం జరిగిందన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చిన కంపెనీపై, ఏజెంట్‌పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర రాజు, కన్నాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ అల్లం సదానందం, రైతులు పావురాల భిక్షపతి, ఎండీ. రహీం, గొల్ల రఘు, రమ, అజ్మీర్ రాజు, దబకట్ల సారంగపాణి, అల్లం రాజు, అల్లెం రాకేష్, సంతోష్ పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భూ కొను'గోలుమాల్'

- రికవరీకి కలెక్టర్ రిజ్వాన్ ఆదేశాలు
- సమాయత్తమవుతున్న డిఆర్‌డిఓ అధికారులు
- 21 మంది నుండి రికవరీకి రంగం సిద్ధం
- 'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



జనగామ జిల్లా చాకలి ఐలమ్మ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, 'సెర్ప్' అధికారులు కుమ్మక్కై భారీ ఎత్తున నిధులను కొల్లగొట్టిన వ్యవహారంలో రూ.2.35 కోట్లను రికవరీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. ఎలాంటి తీర్మానాలు లేకుండా, సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులతోపాటు డిఆర్‌డిఓ అధికారులు కుమ్మక్కై బీడు భూమిని అధిక ధరకు కొనుగోలు చేసిన వ్యవహారం చిలికిచిలికి గాలివానగా మారింది. 'నవతెలంగాణ' ఈ భూ కుంభకోణంపై అక్టోబర్ 25వ తేదీన 'మహిళా సమాఖ్యలో భూ కొనుగోల్‌మాల్.. దళారుల జోక్యం..' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం జనగామ జిల్లాలో ప్రకంపనలు సృష్టించింది. ఈ క్రమంలోనే జనగామ జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల సమాఖ్య సభ్యులు జరిగిన భూ దందాను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా దృష్టికి తీసుకువచ్చారు. వీరి ఫిర్యాదులపై సైతం 'నవతెలంగాణ' ప్రచురించింది. బీడు బారిని భూమిని ఎక్కువ ధరకు కొనుగోలు చేయడం, అసలు పట్టాదార్ల నుండి 4 ఎకరాల భూమిని బినామిలకు రిజిస్ట్రేషన్ చేసి ఎక్కువ ధరకు జిల్లా మహిళా సమాఖ్య కొనుగోలు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరిగింది. 'సెర్ప్' ఉన్నతాధికారి ఒకరు హైద్రాబాద్‌స్థాయిలోనే చక్రం తిప్పడం విమర్శలకు తావిచ్చింది. ఆ ఉన్నతాధికారి స్కెచ్‌లో భాగంగానే జనగామ డిఆర్‌డిఓ కార్యాలయంలోని పలువురు డిపిఎంలు ఇందులో కీలక పాత్ర పోషించి ఆద్యంతం కొనుగోలును రక్తి కట్టించారు. పర్యావసనంగా నిధులను 21 మందికి పంపిణీ చేయడం గమనార్హం. ఈ వ్యవహారం జనగామ డిఆర్‌డిఓలనే కాకుండా జిల్లా యంత్రాంగాన్ని కుదిపేసింది. ఈ భూ దందాలో డిఆర్‌డిఓలోని ఉన్నతస్థాయి అధికారులు, ఇటీవల పనిచేసి బదిలీపై వెళ్లిన మరో అధికారి కూడా కీలక పాత్ర పోషించడం గమనార్హం. ఏదేమైనా ఈ వ్యవహారం 'నవతెలంగాణ' వెలుగులోకి తెచ్చాక జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.

రికవరీకి ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ జిల్లా చాకలి ఐలమ్మ మహిళా సమాఖ్య భూమి కొనుగోలులో జరిగిన అక్రమాలు, అవినీతిలో పాత్ర దారుల నుండి రూ.2.35 కోట్ల నిధులను రికవరీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. దీంతో డిఆర్‌డిఓ అధికారుల్లో వణుకు బయలుదేరింది.

తెర వెనుక పెద్దలపై చర్యలేవీ..?

ఈ భూ దందాకు తెర వెనుక పథకాన్ని రూపొందించిన అసలు ఉన్నతాధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. భూ దందాకు, అక్రమాలు, అవినీతికి పాల్పడి సమాఖ్య పాలకవర్గం నియమ, నిబంధనలను మార్చిన సదరు ఉన్నతాధికారిపై చర్యలు తీసుకోవాలని మహిళా సమాఖ్య సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

21 మంది నుండి రికవరీకి రంగం సిద్ధం..

ఈ భూముల వ్యవహారంలో అసలు పట్టాదార్ల కంటే బినామిలకు పెద్ద ఎత్తున నిధులను బదలాయించడం వివాదాస్పదంగా మారిన విషయం విదితమే. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు చెల్లింపులు అందుకున్న 21 మంది నుండి నిధులను రికవరీ చేయడానికి డిఆర్‌డిఓ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. రికవరీ విషయంలో కె. అశోక్ రూ.19.00 లక్షలు, కె. అనిత రూ.19.00 లక్షలు, కె. నగేష్ రూ.19.00 లక్షలు, కె. లక్ష్మీనారాయణ రూ.19.00 లక్షలు, బి. శ్రీనివాస్ రూ.10.00 లక్షలు, ఎస్. రాజేశ్ రూ.10.00 లక్షలు, కె. వెంకటేశం రూ.27.50 లక్షలు, కె. వీరేందర్ 18.00 లక్షలు, డి. అర్జున్ రూ.4 లక్షలు, పి. ఉదయ్‌కుమార్ రూ.3 లక్షలు, బి. లక్ష్మీ నారాయణ రూ.9.90 లక్షలు, ఎం. మహేశ్ రూ.10 లక్షలు, కె. జీవన్‌కుమార్ రూ.9.50 లక్షలు, కె. శోభ రూ.15.10 లక్షలు, సిఎస్ శోభ రూ.8 లక్షలు , సిఎస్ మనోరంజన్ రూ.8 లక్షలు, ఎం. శ్రావణి రూ.4 లక్షలు, పి. రోజా రాణి రూ.5 లక్షలు, కె. సుమలత రూ.9.50 లక్షలు, గౌతం త్రిదా రూ.2 లక్షలు, జి. శ్రవణ్‌కుమార్ రూ.5.50 లక్షలు చెక్కులను అందుకున్నారు. వీరందరి నుండి జిల్లా అధికారులు రికవరీ చేయనున్నారు.

పీడీఎస్ బియ్యం దందా అంతా హైడ్రామా

- కేసు ఆలస్యంలో మతలబేంటి ?
- లారీ ఎస్కేప్... బియ్యం పక్కదారి ?

నవతెలంగాణ-నెక్కొండ





మండలంలోని బంజరుపల్లిలో అర్ధరాత్రి అంతా హైడ్రామాగా సాగింది. పిడిఎస్ బియ్యం పట్టివేత ఉదాంతం అంతా పక్కదారి పట్టినట్లు స్పష్టమౌతోంది. సివిల్ సప్లై అధికారి ఇచ్చిన రిపోర్టు ఓరోజైతే మరో రోజు కేసు దాఖలు కావడంలో అనుమానాలకు తావిస్తోంది. ఆ మరుసటి రోజే సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌ను ఉన్నఫలంగా విధులనుండి తప్పించడం మరో మతలబుకు దారితీసింది. "పట్టుబడిన బియ్యం పక్కదారి ?" అనే కథనం ద్వారా నవతెలంగాణలో పీడీఎస్ బియ్యం చీకటి దందా ఉదాంతం అక్రమార్కుల్లో కలకలం రేపింది. మరిన్ని వివరాల సేకరణపై ఆరా తీయగా కిందటి నెల అక్టోబర్ 17 మండలంలోని బంజరుపల్లి గ్రామంలోని ఓ రైస్ మిల్లులో పట్టుబడిన పీడీఎస్ బియ్యం పలువురి కాసులవర్షం కురిపించిందన్నా ప్రచారానికి బలం చేకూరింది. ఆ రైస్ మిల్లులో లారీలో పీడీఎస్ బియ్యం లోడ్ అవుతున్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేపట్టారు. స్థానిక పోలీసులు కూడా అక్కడకు చేరుకున్నారు. సుమారు వెయ్యి క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లారీలో తరలించే క్రమంలో పట్టుకోగా దళారులు బేరసారాలకు మభ్యపెట్టినట్లు తెలుస్తోంది. పట్టుకున్న వెంటనే సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వగా డిటీ అక్కడికి చేరుకున్నారు. అంతలోపే పట్టుకున్న లారీ దాదాపు 750 క్వింటాళ్ల బియ్యం ఉన్నటుండి రైస్ మిల్లునుండి మాయం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా పట్టుకున్న ఆ కొద్దిపాటి బియ్యం పై సదరు డిటీ తెల్లవారుజాము వరకు పంచనామా నిర్వహించారు. 18న డిటీ పీడీఎస్ బియ్యంగా గుర్తించి పోలీసులకు కేసు నమోదుకు రెఫర్ చేశారు. అయితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాత్రం పీడీఎస్ బియ్యంపై 19వ తేదిన ఆలస్యంగా కేసు నమోదు చెయ్యడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో భారీ మొత్తంలో దళారులు ముట్టజెప్పడంతో టన్నుల కొద్ది బియ్యం పట్టుకున్న లారీ ప్రస్తావనే లేకుండా పోయింది. అధికారుల నడుమ సమన్వయలోపమా లేదా రైస్ మిల్లర్ల ప్రలోభాల ప్రభావామా మొత్తానికి ఈ దందా అంతా సుఖాతంగా ముగింపజేశారు. మాయమైన లారీ, బియ్యం అప్పటికప్పుడు బదిలీ అయిన డిటీ తతంగం పై ఉన్నతాధికారులు విచారణ చేపడితే దందా ముసుకు తొలిగే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎస్సై మహేందర్‌ను ఫోన్‌లో వివరణ కోరగా... 17న రైస్ మిల్లులో బియ్యం పట్టుకున్నది వాస్తవమే. ఆ బియ్యంపై సివిల్ సప్లై అధికారుల రిపోర్టు ఆధారంగా రైస్ మిల్లులో దొరికిన 105 క్వింటాళ్లకు అనుగుణంగా సంగని సతీష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రాచీన గుట్టకు ఎసరు.. పర్మిషన్ పేరుతో కట్టింది కొసరు

- పడగ విప్పిన మొరం మాఫియా
- మూడు ఊళ్ల ప్రజల ముప్పు తిప్పలు.
- అభివృద్ధి మంత్రంతో నాయకుల తంత్రం
- గుట్టపై జాతీయ పక్షుల ఆవాసాలు

నవతెలంగాణ-సంగెం

కాకతీయుల కాలం నుంచి ఆ గుట్టకు ఒక ప్రత్యేకత ఉందని, పూర్వం కాకతీయుల కాలంలో యుద్ధాలు జరిగినప్పుడు సైనికుల స్థావరంగా ఆశ్రయం ఉన్నట్లుగా ఆనవాళ్లు ఉన్నాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెబుతుంటారు. దాదాపు రెండు మూడు వందల ఎకరాల విస్తీర్ణంలో ఆ గుట్టలు విస్తరించి ఉండి, వాటి మీద రాళ్లతో నిర్మించిన రాతి గోడ ఇప్పటికీ గుట్ట కిందికి కనిపిస్తుంది. గుట్టమీద హనుమాన్ విగ్రహం, లక్ష్మీనరసింహస్వామి గుడి ఉన్నాయి. గుట్టపైన జాతీయ పక్షులైన నెమళ్ల ఆవాసంగా ఉంటున్నాయి. నర్సానగర్, జాటోత్‌తండా, స్టేషన్ తండ గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్న గుట్టలే ఎల్గూరు గుట్టలు. ప్రాచీన చరిత్ర కలిగిన ఈ గుట్టలను కొందరు వ్యాపార కోణంతో అభివద్ధి అనే మంత్రంతో గుట్టలను తవ్వడానికి గనుల శాఖ, భూగర్భ శాఖ అనుమతులు తీసుకున్నామంటూ చెప్పుకుంటూ మొరం దందా చేస్తున్నారు. అనుమతుల కోసం వేలల్లో చలానాలు కట్టి, లక్షలల్లో లాభాలు ఆర్జించాలనే ధ్యేయంతో ఈ తతంగం నడిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజులుగా గుట్ట చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఎలాంటి లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఆ కాంట్రాక్టర్‌కే వత్తాసు పలుకుతూ ఎవరి దారి వారిదే అన్నట్టు యథేచ్ఛగా మండల కేంద్రం నుండి మొరం దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రాచీన చరిత్ర కలిగిన ఎల్గూర్‌గుట్టను రక్షించాలని, మొరం తరలిస్తున్న వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ప్రజలు వేడుకుంటున్నారు.



మాకు గుట్టే ముద్దు..అభివృద్ధి వద్దు : జాటోతు రాజేందర్



అభివృద్ధి అంటూ మూడు గ్రామాల ప్రజలను అయోమయానికి గురి చేస్తూ నమ్మబలుకుతున్నారు. కానీ మా గుట్టను నేలమట్టం చేస్తే అభివృద్ధి ఎలా జరుగుతుంది? ఎక్కడో నిర్మిస్తున్న పరిశ్రమలకు మా గుట్టలను విచ్ఛిన్నం చేసి మొరాన్ని రాళ్లను తరలిస్తే ఎవరికి లాభం? మాకు మా గుట్టలే ముద్దు, తాతల కాలం నాటి గుట్టలను కూల్చుతామంటే అలాంటి అభివద్ధి మాకు వద్దు.

గుట్టల వల్లనే మాకు సమృద్ధిగా వర్షాలు : ఆవునూరి రంజిత్



ప్రభుత్వ భూమి అని అధికారులు అనుమతులు ఇచ్చారని చెప్పుకుంటూ మొరాన్ని తరలి స్తున్నారు. తాతలనాటి కాకతీయుల గుట్టలని చెప్పుకునేవాటిని నేలమట్టం చేసి ఆనవాళ్లు లేకుండా చేస్తారా? ఈ గుట్టలు ఉండడం వల్లనే మా గ్రామాలకు చాలినంత వర్షాలు పడి పంటలు సమద్ధిగా పండుతాయి. అందరం సుఖసంతోషాలతో ఉన్నాము.

ప్రభుత్వ భూమైతే దందా చేయొచ్చా..? : పెద్దపెల్లి రవీందర్



నిరుపేదలు ప్రభుత్వ భూములలో చిన్నచిన్న గుడిసెలు వేసుకుని ఉంటే ఆ ఇళ్లను సైతం నిలువ నీడ లేకుండా కూల్చివేస్తున్నారు. మరి ఇక్కడ వర్తించదా? ప్రభుత్వ భూముల్లో మొరం తీసుకోవచ్చని ప్రైవేటు వ్యక్తులకు ఎలా అనుమతులు ఇస్తారు? ఇదంతా ఒక నాటకంలా ప్రజలను మభ్యపెడుతూ తలా ఇంత అన్న చందంగా దందా సాగుతుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఈ విషయం మీద దృష్టి సారించి మాకు న్యాయం చేయాలి.

మెడికల్ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ దివాకర్ టీఎస్

భవన నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-ములుగు

నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో ముందుగా మెడికల్ కళాశాలలో క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్,



లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్‌లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో తరగతులు కావాల్సిన అవసరమైన వసతి సౌకర్యం సమకూర్చాలని సూచించారు. ఒకసారి కళాశాల తరగతులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని అన్నారు. తరగతులకు సరిపడా ఫర్నిచర్ వచ్చిందా? ఇంకా ఏమైనా అవసరం ఉంటే సమకూర్చాలని, ప్రాక్టికల్స్ తరగతులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నర్సింగ్ కళాశాలకు కావాల్సిన మొదటి బ్యాచ్‌కు 2రూములు, ల్యాబ్స్ పార్టేశన్ ఏర్పాటు చేయాలన్నారు. కలశాల ఎ, బీ, సీ బ్లాకులలో అన్ని పనులు పూర్తి చేసి 10 రోజుల్లో అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో టీజీఎంఐడీసీ,. ఈఈ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌లాల్, డీఈ రాజశేఖర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పస్రా గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

పంచాయతీ అధికారి శ్వేతకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సోమమల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పస్రా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీపీఐ(ఎం) పార్టీ పస్రా గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ఎర్రకుంట శ్మశానవాటికకు సంబంధించిన మోటారు చెడి



పోయి రెండు నెలలు గడిచినా గ్రామపంచాయతీ అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వెంటనే మోటార్‌రిపేర్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నీటిని అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో రాజుకాలనీ, అభ్యుదయకాలనీ, ఎస్సీకాలనీ, ముద్దులగూడెం గ్రామంలో రోడ్ల వెంట పిచ్చి మొక్కలు పెరిగి చెత్తాచెదారంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, వెంటనే గడ్డి మందు పిచికారి చేయించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. అభ్యుదయ కాలనీలో పొలాలకు సంబంధించిన నీరు పోవటానికి రహదారి వెంట కాలనీలో పక్కా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మొద్దులగూడెంలో ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ చేస్తున్న డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ అధికారి శ్వేతకు అందించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు గొంది రాజేష్, అంబాల మురళి, గొర్ల శ్రీనివాస్, మంచాల కవిత, మడిపల్లి మొగిలి, ఎండి అంజద్, సామా మహేష్, సిరిపల్లి జీవన్, కడారి అశోక్, గణేష్, వీరయ్య, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు చల్వాయి విద్యార్థి 'వర్షిని'

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన కొండా రమేష్-స్వప్న దంపతుల కుమార్తె వర్షిని ఇటీవల జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. కాగా శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో రమేష్ దంపతులు తమ కుమార్తె వర్షినిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



వర్షిని వెంకటాపూర్ మండలంలోని పాలంపేట మైనార్టీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుందని, ఎస్సెస్సీలో 9.8 ర్యాంకు సాధించిందని, విద్య క్రీడల్లోనూ, సాంస్కృతిక నత్యాలలో కూడా ముందంజలో ఉంటుందని తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అం దించాలని వరంగల్ నూతన డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీహెచ్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్య కేంద్ర పరిసరాలు పరిశీలిస్తూ ల్యాబ్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిహెచ్సీలో పాము, కుక్క కాటుకు సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని మండల వైద్యాధికారికి సూచించారు. వైద్యసిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఉంచాలని అందించాలన్నారు. అనంతరం మండలంలోని నీరుకుళ్ల,పెద్దాపూర్, అక్కంపేట, సబ్ సెంటర్ల పనితీరును తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నర్సింగ్‌రావు, డాక్టర్ పుష్పలీల, సిహెచ్ఓ జునేది, స్టాఫ్ నర్స్, ఆశా వర్కర్లులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మీ సేవలు నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-నయీంనగర్

ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించహిన మీరు నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝాఅన్నారు. పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన పదవీవిరమణ కార్యక్రమానికి సీపీ ముఖ్యఅతిథిగా హాజరై పదవీవిరమణ పొందుతున్న ఆర్ఎస్ఐ అబ్దుల్ ఖయ్యూమ్, ఎస్ఐ గణపతి, ఎఎస్ఐలు సాంబయ్య, రుషేంద్రమని, నర్సింహులు, హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘకాలంగా పోలీస్‌శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో ప్రధాన కారుకులన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ, ఆర్ఐలు సతీష్, స్పర్జన్‌రాజ్, శ్రీధర్, ఆర్ఎస్ఐ సాయికిరణ్ పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు ప్రత్యేక గుర్తింపునివ్వాలి

నవతెలంగాణ-సుబేదారి

రజక వృత్తిదారులకు ప్రభుత్వం పత్రేక గుర్తింపునిచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనివ్వాలని సీపీఐ(ఎం) అనుబంధ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కంచర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజం రజకులను చాలా చిన్న చూపు చూస్తుందన్నారు. రజకుల ల్యాండ్రి లకు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని, కరెంటు ప్రమాదం వారికి 2లక్షల నష్టం పరిహారం చెల్లించాలని అన్నారు. బీసీ కులగణనకు అందరూ ,కుల సంఘాలు సహక రించాలని కోరారు. బుట్టిశ్యామ్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీ,ఎస్టీలకు మాదిరిగానే బీసీ అట్రాసిటీ ఆక్టివ్ కూడా తీసుకురావాలని కోరారు .అలాగే భగ్గి రాజు ముదిరాజు మాట్లాడుతూ ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుంచి బీసీ ఎకు మార్చాలని కోరారు.

అలాగే వడ్డెర సంఘం నుంచి నాయకులు వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చాలని కోరుకున్నారు.పలకడానికి చాలా ఇబ్బందిగా ఉన్న బీసీకులంలో ఒక కులాన్ని కులంపేరు మార్చాలనికోరారు. ఈ కార్యక్రమంలో చాలా దరఖాస్తులు వచ్చాయి చాలా కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టీటీడీలో బంజారాలకు ప్రాతినిథ్యం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచప్రఖ్యాతిచెందిన హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం బోర్డులో బంజారాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్ ఆలోజీ నాయక్ కోరారు .శ్రీవేంకటేశ్వరస్వామికి హథీరాం బావాజీ సేవలు చేశారన్నారు. బంజారాలకు ప్రాతినిధ్యం కల్పించి మూడ్‌వర్గాన్ని ప్రోత్సహించాలని విన్నవించారు.

రాష్ట్ర చరిత్రలో కులగణన ఒక సువర్ణ అధ్యాయం



- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర చరిత్రలో కులగణన ఒక సువర్ణ అధ్యాయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ డీసీసీ భవన్‌లో ఏఐసీసీ ఆదేశాలనుసరం, టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన జరిగిన కుల గణన సర్వేపై అవగాహన విస్తృతస్థాయి సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వా రాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు , రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాల్గొన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీలకతీతంగా ప్రజాప్రయో జనాల దృష్ట్యా కులగణన పక్రియ ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ అధ్యక్షుల నాయత్వంలో జరగనున్నదన్నారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ తీసుకొని ఒక మహోన్నత కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవన, వైవిద్యఅంశాలను సర్వే ద్వారా తీసుకుని అందరికీ లబ్దిచేకురే విధంగా కార్యాచరణ ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరికి సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు సమాకుర్చాలానే ఉద్దేశ్యంతో ప్రభు త్వం నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ల నాయకత్వంలో మ రింతపటిష్టం చేసే పక్రియ కొనసాగుతుంది. గతప దేళ్లలో కుల గణన చేయలేక,కుటుంబ సర్వే నిర్వహించుకుని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారన్నారు.

చాలా రాజకీయ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు బీసీలకు 52శాతం శాతం కావాలని మాట్లాడిన ఇటీవలే నిర్వహించిన అన్ని పరీక్షల ఫలితాల్లో 57శాతం బీసీలకు రావడం జరిగింది. కాంగ్రెస్‌ఎప్పుడు కూడా అన్నివర్గాల ప్రజలకు, అన్నికులాలను సమదృష్టితో పరిపాలిస్తుంది.పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో 2021లో జరగాల్సిన కులగణన ఇంత వరకు నిర్వహించలేదన్నారు.

పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒత్తిడితో 2025లో కుల, జనగణన ఉంటుందని పలికారని రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే పక్రియలో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా కాంగ్రెస్ అడ్డుకట్ట వేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విశ్లేషకులు, బీసీ కులనాయకులు, పెద్దలు వారి సూచనలు సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కురపాటి వెంకట నారాయణ, కేయు ఈసీ మెంబర్ పుల్లూరి సుధాకర్, తిరుణహరి శేషు ప్రజా ప్రతినిధులు,బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రౌడీ షీటర్‌పై పీడీయాక్ట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రౌడీ షీటర్‌పై వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారంవారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేసారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్‌పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మీల్స్‌కాలనీఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం నిందితుడికి హుజురాబాద్ సబ్‌జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెంబర్ నెల 13వ తేదీన మరో నిందితుడితో కలసి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి దారుణముగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

అలాగే గతంలో తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు, మరికొన్ని హత్యాయత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్లినా అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడిపై పిడియాక్ట్ నమోదు చేయడం జరిగిందని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడినా సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

డైట్ కాస్మొటిక్ చార్జీల పెంపుపై హర్షం



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జెస్, కాస్మోటిక్ చార్జెస్ పెంపు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడానికి హర్షిస్తూ విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

బహిరంగ విచారణ వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం

- **బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై నిర్వహించిన బహిరంగ విచారణలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ బందం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణ ముందు భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒక బృహత్తర కార్యక్రమం ప్రారంభానికి ముందు కమిషన్ బృందం సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్.నాగరాజు,ఎమ్మెల్సీలు సారయ్య, నర్సిరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు తమ బృందాన్ని కలిశారని పేర్కొన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ విచారణకు ఉమ్మడి వరంగల్ జిల్లా చెందిన వివిధ కులసంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, లిఖితపూర్వకంగా వినతులను అందించారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉమ్మడిజిల్లాకు చెందిన వివిధ వర్గాల నుండి బీసీ కమిషన్ విజ్ఞప్తులను స్వీకరించిందని చెప్పారు. హనుమకొండ, వరంగల్ 142, జనగామ 27, మహబూబాబాద్ 26, భూపాలపల్లి 28, ములుగు జిల్లా నుండి 07 విజ్ఞప్తులు అందాయన్నారు.బీసీ సంఘాల ప్రతినిధులు జనాభా దామాషా ప్రాకారం రాజకీ యాల్లో కూడా తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కోరారని తెలిపారు. బీసీ కులాల పునర్వ్యవస్థీకరణ చేయాలని, బీసీ లపై దాడులు అరికట్టేందుకు అట్రాసిటీ చట్టం తీసుకురావాలని అభిప్రాయాలు, విజ్ఞప్తుల ద్వారా తెలియజేశార న్నారు. దూదేకులు, ఇతర మైనారిటీ వర్గాల వారు కూడా తమకు ఇతర కులస్తుల మాదిరిగా అవకాశం కల్పించాలని కోరారని తెలిపారు.

కుల నిర్మూలన సంఘం వారు రిజర్వేషన్ జాబితాలో ఐదు శాతము నో క్యాస్ట్ వారికి రిజర్వేషన్ కేటాయించాలని వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు. బహిరంగ విచారణ సందర్భంగా పలువురు మహిళలు బాలికల హాస్టల్ లో సౌకర్యాలు లేవని, సమస్యలు నెలకొని ఉన్నాయని తమకు ఫిర్యాదు చేశారని చెప్పారు. వారి ఫిర్యాదు మేరకు సమావేశ అనంతరం నెలకొన్న సమస్యల పరిశీలన నిమిత్తం బాలసముద్రంలోని హాస్టల్‌కి వెళ్లి పరిశీలిస్తామన్నారు. బహిరంగ విచారణకు వివిధ కుల సంఘాల ప్రతినిధులకు, ప్రజలకు, అధికారులు ఎంతో సహకరించారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ సర్వేలో పాల్గొనాలని కోరారు. సర్వే ఆధారంగానే భవిష్యత్ ఆధారపడి ఉండనుందని ఉన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కు బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ప్రజలు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. సర్వే సందర్భంగా ఇచ్చే సమాచారం ఆధారంగానే ప్రభుత్వం ఫలాలు అందుతాయన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కి సంబంధించి 200 టోకెన్లు అందజేశామన్నారు. బీసీ కమిషన్ కు వివిధ కులసంఘాలు, ప్రజలు తమ అభిప్రాయాలు, విజ్ఞప్తులను అందించేందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను నివేదించారని ప్రశాంతంగా విజ్ఞప్తులను అందించారని పేర్కొన్నారు.

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ బీసీ కమిషన్ బృందానికి వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, విజ్ఞప్తులను అందించారని పేర్కొన్నారు.

కిడ్నీవ్యాధిగ్రస్తుడికి ఎన్ఆర్ఐ చేయూత



నవతెలంగాణ-ధర్మసాగర్

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మండలంలోని నారాయణగిరికి చెందిన పసునూరి రాజుకు ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాంరెడ్డి శనివారం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మడి కంటి రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ పుట్ట కుమార్, మడి కంటి క వెంకన్న, కాంగ్రెస్ అధ్యక్షుడు దుస్స రాజయ్య, నాయకులు గంటే కష్ణ, భాష బోయిన రాజు, వక్కల వీరన్న, వక్కల కరుణాకర్, వక్కల యాదగిరి, వెంకటనారాయణ, రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-సుబేదారి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్‌లను గుర్తించాలని,రైస్ మిల్లుల వద్ద తాలుపేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలులేదని, ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లాల్లోని ర్దేశించు కున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హైదరాబాద్ లోని సచివాల యం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలుపై తీసు కోవాల్సిన చర్యల గురించి శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈవీసీలో హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



మండల కేంద్రంలోని ఎంజెపీ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం ఎస్సై బొరగల అశోక్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటీపీ ఫ్రాడ్స్, డీప్ ఫేక్, డెలివరీ స్కామ్స్, కొరియర్ స్కామ్స్, ఫేక్ పోలీస్ ఆఫీసర్ స్కామ్స్ వంటి సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయో విద్యార్థులకు వివరించారు. 1930టోల్ ఫ్రీ నెంబర్ గురించి, డబ్బు కోల్పోయిన గంట లోపు 1930 నెంబర్‌కు కాల్ చేసి నేరాన్ని రిపోర్ట్ చేయాలని వివరించారు. అపరిచితులు లింక్‌లు పంపిస్తే ఓపెన్ చేయకూడదని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలి

కాటారం ప్రభుత్వ ఆస్పత్రిపై బాలింత ఆరోపణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి మౌనిక నిర్లక్ష్యంతోనే తన బిడ్డ చనిపోయిందని బాధితురాలు హరిత ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డెలివరీ కోసం అడ్మిట్ కాగా వైద్యులు పట్టించుకోకుండా తన బిడ్డను పొట్టనపెట్టుకున్నారని ఆరోపించారు. నొప్పులు రాక ముందే ప్రసవం చేసే క్రమంలో తన బిడ్డ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు నా పరిస్థితి విషమంగా మారడటంతో నన్ను భూపాలపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారని, అప్పటికి నా పరిస్థితి విషమంగానే మారిందన్నారు. నిర్లక్ష్యం వహించిన వైద్యురాలు, సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వైద్యుల వల్లే ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు.



శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకశోభ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రఖ్యాతిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శనివారం కార్తీక మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున దేవాలయానికి చేరుకొని కార్తిక మాస మొదటి రోజు సందర్భంగా ఆకాశ దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ దేవాలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు.

ప్రజలకు దూరం చేయాలనే కుట్రతోనే తప్పుడు సమాచారం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జివ్వాజీ తిరుపతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల ప్రజలను తమను దూరం చేయాలనే ఉద్దేశంతో కొందరు పనిగట్టుకుని తమపై మావోయిస్టులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, అది సరి కాదనిబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జివ్వాజీ తిరుపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 30ఏండ్లుగా ప్రజా సేవలో ఉంటూ భార్యాభర్తలిద్దరం ప్రజాసేవకే అంకితమై పని చేశామని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఉద్యమించామని గుర్తు చేశారు. తమ ప్రాంతానికి దూరం చేయడానికి కొంతమంది కుట్ర చేసి మావోయిస్టులకు తప్పుడు సమాచారం ఇచ్చారని, మావోయిస్టులు పునరాలోచన చేయాలని కోరారు. ఈ ప్రకటన ఎవరిని ఛాలెంజ్ చేసినట్టు కాదని, తమ మనోభావాలు దెబ్బతీసే ప్రయత్నంలో బాధతో పునరాలోచించాలని వేడుకుంటున్నామని తెలిపారు.

తాళాలు పగలగొట్టి ఇంటిలో చోరీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన ఎస్.కె షాబుద్దీన్ ఇంట్లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియదు వ్యక్తులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. షాబుద్దీన్ ఇంటికి తాళం వేసి వ్యాపార నిమిత్తం వేరే ఊర్లకు బతుకుదెరువు కోసం వెళ్లారు. ఇదే అదనగా చూసుకొని కొందరు గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. శనివారం ఉదయం తమ బంధువైన ఎండీ అంజాద్ ఖాన్ ఇంటి వద్దకు వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాళాలు పగలగొట్టిన ఇంట్లో ఏ వస్తువులు పోయాయో తెలియదు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలిస్తున్నారు.



ప్రేమ పేరుతో మోసం.. వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు శారీరకంగా వాడుకుని వదిలేసిన మహదేవ్‌పూర్‌కు చెందిన షేక్ అబ్దుల్ కలీక్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. మహిళా ఫిర్యాదు మేరకు శనివారం నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినట్టు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని డా బి ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డీసీవో వాలియా నాయక్, డిఆర్డీఓ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ చాలా ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న సమస్య రాకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద పటిష్ఠ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



కార్తీక మాసం ప్రారంభం

కాళేశ్వరంలో భక్తుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శనివారం నుండి నెల రోజుల పాటు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతున్నట్టు దేవస్థానం ఈవో మారుతి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. శనివారం కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తెల్లవారుజామున గోదావరిలో పుణ్య స్థానాలు ఆచరించి దేవాలయంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.



బాధిత కుటుంబాలకు 'గుడాల' పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలం కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన బండారు లక్ష్మి, శనివారం మచ్చ వెంకటస్వామి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను తాజామాజీ జెడ్పీటీసీ భర్త గుడాల శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కన్నయ్యగూడెం మండలం చింతరేవుల గ్రామానికి చెందిన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేశారు.

మెస్ చార్జీల పెంపుతోనైనా మెరుగైన మెనూ అందేనా.?

విద్యార్థుల డైట్ ఛార్జీలు పెంపు

కొత్త మెనూ రూపకల్పనలో నిమగ్నమైన అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల కోసం ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలను ఏర్పాటు చేసింది. నాణ్యమైన విద్య, వసతి, భోజనం అందించేలా నిధులను కేటాయిస్తుండగా, ధరలకు అనుగుణంగా రెండు, మూడేళ్లకోసారి మెస్ చార్జీలను సవరిస్తుంది. అయితే, 2016-17విద్యా సంవత్సరం తర్వాత ధరలు సవరించకపోవడంతో వసతి గహాలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు. ఈ మేరకు విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుంచి పెరుగుతున్న డిమాండ్ ప్రభుత్వం మెస్ చార్జీలే కాక కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన చార్జీలు శుక్రవారం నుంచే అమల్లోకి రాగా ఏడేళ్ల తర్వాత మెస్ చార్జీలు పెరగడంతో విద్యార్థులకు కొంతమేర నాణ్యమైన భోజనం అందతుందని ఆశిస్తున్నారు. పెంచిన మెస్ ఛార్జీలతోనైన మెరుగైన మెనూ అందేనా అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా, 2017 ధరల ప్రకారం నాడు నిర్ణయించిన డైట్ చార్జీలను ప్రస్తుతం 40శాతం మేర పెంచడం విశేషం.

మెనూపై అధికారుల కసరత్తు..

వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు మెస్,చార్జీలను ప్రభుత్వం పెంచడంతో మెనూ రూపకల్పనపై అధికారులు దృష్టి సారించారు. రోజూ ఉదయం రాగి జావ, పాలు, తర్వాత అల్పాహారం (ఇడ్లీ, గోధుమ రవ్వ ఉప్మా, కిచిడీ వంటివి, సాయంత్రం కూరగాయలు, సాంబారు, పప్పు, రసంతో భోజనం పెట్టేలా మెనూ సిద్ధం చేస్తున్నారు. ఆదివారం చికెన్‌తో పాటు రోజు విడిచి రోజు అరటి పండు, ప్రతిరోజు కోడిగుడ్డు, సాయంత్రం వేళ స్నాక్స్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే మెనూ అమలుకు ఉన్నతాధికారుల నుంచి సూచనలు రావడంతో అధికారులు కూడా సిద్ధమవుతున్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో మండలంలోని కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాల, మోడల్ స్కూల్ హాస్టల్, తాడిచెర్లలోని గిరిజన వసతి గృహంలోని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పాత...కొత్త చార్జీ డైట్ చార్జీలు

ఒకో విద్యార్థికి నెలకు 3నుంచి 7వ తరగతి వరకు పాత చార్జీలు రూ.950.. కొత్త చార్జీలు రూ. 1,330, 8 నుంచి 10వ తరగతి వరకు పాత చార్జీలు రూ.1100.. కొత్త చార్జీలు రూ.1540, ఇంటర్ మొదలు పీజీ వరకు పాత చార్జీలు రూ.1500...కొత్త చార్జీలు రూ.2100 పెరిగాయి.

ఒక్కొక్క విద్యార్థికి కాస్మోటిక్ చార్జీలు

3నుంచి ఏడో తరగతి వరకు బాలికలకు పాత చార్జీలు రూ.55, కొత్త చార్జీలు రూ.175, 8 నుంచి 10వ తరగతి వరకు బాలికలకు పాత చార్జీలు రూ.75 కొత్త చార్జీలు రూ.175, 3 నుంచి 7వ తరగతి వరకు బాలురకు పాత చార్జీలు రూ.62, కొత్త చార్జీలు రమ్150, 8నుంచి 10వ తరగతి వరకు బాలురకు పాత చార్జీలు రూ.62, కొత్త చార్జీలు రూ.200 పెరిగాయి.

దేశ చరిత్రలో గొప్ప మైలురాయిగా బీసీ కుల గణన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

దేశ చరిత్రలో బీసీ కుల గణన గొప్ప మైలు రాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పీసీసీ ఆదేశాల మేరకు బీసీ కులగణన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం నవంబర్ 6నుండి చేపట్టబోతున్న బీసీ కులగణన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు చేపట్టారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వంలో నవంబర్ 30వ తేదీ వరకు చేపట్టబోతున్న బీసీ కులగణన అన్ని కులాల ఆర్థిక స్థితిగతులను తెలిపేలా ఉంటుందన్నారు. బీసీ కులగణనను చేపట్టే క్రమంలో ప్రతిపక్ష నాయకులు ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నాయని, గ్రామాలల్లో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేపడతామని చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా నాయకులు రాంనరసింహారెడ్డి, రాష్ట్ర అధికారిక ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్ కౌన్సిలర్లు శిరుప అనిల్, శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కష్టయ్య పాల్గొన్నారు.





విష్ణును ఆదర్శంగా తీసుకోవాలి

విష్ణును ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మంజునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన సింగరేణి ఫిట్టర్ ఉద్యోగ నియామక పరీక్షలలో రాష్ట్రంలోనే మూడవ ర్యాంకు సాధించిన ఓరుగంటి విష్ణును ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే 3వ ర్యాంకు సాధించడం మన జిల్లాకే గర్వకారణం అని... విష్ణును అందరూ ఆదర్శంగా తీసుకొని పట్టుదల తో కషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల రాజేందర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 157 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, ఇందులో 3513మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ నెల 4 నుంచి పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 31నాటికి సిలబస్ పూర్తి చేయాలని, సోమవారం- తెలుగు మంగళవారం- ఇంగ్లీష్ బుధవారం- గణితం గురువారం-ఫిజికల్ సైన్స్ శుక్రవారం- బయోసైన్స్. శనివారం- సోషల్ స్టడీస్ (ఒకటో, మూడో శనివారం సెకండ్ లాంగ్వేజ్ హిందీ ప్రత్యేకతలు నిర్వహించాలన్నారు. ఈ సంవత్సరంలో అన్ని పాఠశాల నుండి 3513మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని, గత సంవత్సరం 3547 విద్యార్థులు రాయగా 3288 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని గుర్తు చేశారు. 92.69 శాతం ఉత్తీర్ణత సాధించగా రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 16వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక తరగతులకు అందరు విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి ఎవరైనా హాజరు కానట్లయితే వారికి సమాచార అందించాలని సూచించారు. ప్రత్యేక తరగతుల టైం టేబుల్‌ని తరగతి గదిలో ప్రదర్శించాలన్నారు. ప్రత్యేకతల రిజిస్టర్లు ఉపాధ్యాయులు ఆ రోజు పునఃశ్చరణ చేసిన అంశము హాజరైన విద్యార్థుల సంఖ్య తదితర వివరాలను సెషన్ వారీగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో సంబంధిత అధికారులు సెక్టోళ్ల అధికారులు మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేసి సంబంధిత రిపోర్టును కార్యాలయంలో అందించాలని సూచించారు.



కొనుగోలు కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించడానికి త్వరలో ప్రారంబించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయనున్న కల్లాలను శనివారం తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మండలంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో తాడిచెర్ల, మల్లారం, కొండంపేట, వళ్లెంకుంట, కొయ్యూర్, పెద్దతూండ్ల తదితర గ్రామాల్లో సుమారుగా 12కొనుగోలు కేంద్రాలను ప్రారబించడానికి ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. మండలంలో రైతులు 10 శాతం మాత్రమే పొలాలు కొస్తున్నట్లుగా, పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ఊపందుకున్న తరువాత ప్రారంభిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభాలకు రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు చేతులమీదుగా ప్రారంభం కానున్నట్టుగా తెలిపారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ, సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసాల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండలో (జెఎన్ఎస్) జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్-17 బాల బాలికలకు నిర్వహించిన ఆటల పోటీల్లో బాలుర కబడ్డీ విభాగంలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ నాగబెల్లి సిద్ధు, సాఫ్ట్‌బాల్ బాలికల విభాగంలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విద్యార్థిని బొల్లావేణి అనూష ఎంపికైనట్లు పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల, కళాశాల అధ్యాపకులు ధనలక్ష్మి సమీరా, ఆయేషా, శివప్రసాద్ రాజు, పి ఈ టి, జంగ పెల్లి,సమ్మయ్య,ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామస్వామి, చెబిరుద్దీన్ రాజు, సాగర్‌లి పిల్లలని అభినందించారు.

బాలాజీ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవ తెలంగాణ మహాదేవపూర్/కాటారం



కాటారం మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బాలాజీ ప్రైవేటు హాస్పిటల్‌పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో కనీస మౌలిక వస్తువులు లేకుండా ధనార్జన ధ్యేయంగా పేద ప్రజల అనారోగ్యాలను ఆసరాగా చేసుకుని అవసరం లేకపోయినా హైడోస్ మెడిసిన్స్, సెలైన్స్ స్టెరాయిడ్స్ ఇస్తూ ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు తక్షణమే బాలాజీ ఆస్పత్రిపై సమగ్ర విచారణ జరిపి సీజ్ చేయాలని చేయాలన్నారు. ఇంతకాలం ప్రజలను మోసం చేసినందుకు కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

సమగ్ర కుల గణన సర్వే చేపట్టాలి

కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్‌గౌడ్

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో సమగ్ర కుల గణన సర్వే చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్‌గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కమిషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల గణన చేపట్టి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42శాతం అమలు చేసి ఏబీసీడీ వర్గీకరణ, చేతి వత్తిదారులకు ఉపాధి కల్పించాలని కోరారు. జీఓ 560 ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి (సొసైటీ) 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ప్రభుత్వ భూమి లేనిచో కొనివ్వాలన్నారు. నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని. కేఫ్‌లు ఫాల్స్ ఏర్పాటు చేసి గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకు సరిపడా ఆర్థిక సహాయం బీసీ సంక్షేమ శాఖ నుండి అందించాలన్నారు. బీసీ కార్పొరేషన్‌లో 15మంది చొప్పున ఏర్పాటు చేసుకున్న గౌడ సొసైటీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. దశలవారీగా మధ్య నిషేధం అమలు చేయాలి. బెల్ట్ షాపులు తక్షణమే నిరోధించాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో తరతరాల నుండి జీవిస్తున్న గౌడుల కు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు.

యాదవ కులస్తులను జనాభా దామాషా ప్రకారం గుర్తించాలి

డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు

నవతెలంగాణ-మహాదేవపూర్

యాదవ కులస్తులను జనాభా దామాషా ప్రకారం గుర్తించాలని బీసీ కమిషన్ నిరంజన్‌కు లేక రాసినట్లు యాదవ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరు స్వామియాదవ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ జన గణనతో పాటు కుల జనన నిర్వహించి ఏబిసిడిలుగా రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగ నియామకాలు అవకాశం కల్పించాలని, గాండ్ల కులంతో బీసీ సర్టిఫికెట్లు పొందారని, వెంటనే వాటిని రద్దు చేయాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ను రద్దు చేయాలని, యాదవ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలని తెలిపారు. యాదవ కులస్తులు గొర్రెలు మేకల పెంపకానికి రాష్ట్రమంతా తిరుగుతూ జీవనం సాగించడానికి సంచరిస్తుండడంతో సంచార జాబితాలో చేర్చాలని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన యాదవులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, గొర్రెలు మేకల పెంపకంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుందని గొర్రెలు మేకల పెంపకాన్ని 8 శాతం సబ్సిడీతో ప్రత్యేక షెడ్లకు రుణాలు మంజూరు చేయాలని కోరారు.

బీసీ, బీసీలఉప కులాలకు న్యాయం చేయాలి

రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్‌కు వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిసి,బిసి ఉప కులాలకు న్యాయం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య నాయీ,కాటారం డివిజన్ ఇంచార్జి ఆత్మకూరి స్వామి యాదవ్ లు శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషనర్, చైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు బీసీ జనగాననతో పాటు కులగనన చేసి ఏ,బి,సి,డిలుగా చట్టసభలలో, స్థానిక సంస్థల్లో, ఉద్యోగ విద్య నియామకాల్లో జనాభా తమాషా ప్రకారంగా రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు.

కులగణనకు సహకరించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఈ నెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్నట్లు కుల గణనకు ప్రజలందరూ సహకరించాలని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజాబాబు, అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ తెలిపారు. అధికారులు ప్రతి ఇంటికి వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు 'వర్ధినిసేన'

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన శాస్త్రాల సరిత-తిరుపతి దంపతుల కూతురు, మాజీ సర్పంచ్ మనవరాలు వర్ధినిసేన ఈ నెల గోవాలో జరిగే అంతర్జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. తొమ్మిదో తరగతి చదువుతున్న వర్ధినిసేన జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సూరారంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సూరారం గ్రామపంచాయతీలో ఆధార్ సెంటర్ ప్రారంభించారు. ఈ ఆధార్ సెంటర్ 4రోజులు మాత్రమే ఉంటుందని, ఆధార్‌లో ఫోన్ నెంబర్, ఫోటో మార్చుకొనుట, అడ్రెస్స్ మార్చుట, ఇంకా ఏ ఇతర మార్పు చేయాలనుకున్న ఆధార్ సెంటర్‌లో సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి కారోబార్ రాజమౌళి ఒక ప్రకటన తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన మాట కోసం కుల గణన

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా కుల గణన చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్,ఆరు గ్యారెంటీల చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్ బాబు సూచనలతో భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కులగణన రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో సరికొత్త విధానంతో ఈనెల 6 నుంచి సమగ్ర ఇంటింటా సర్వే చేయడానికి సిద్ధమైనట్లుగా తెలిపారు.దీనికి సంబంధించిన అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తిస్థాయిలో అయినట్లుగా తెలిపారు.

మండల మహాసభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్
సీపీఐ(ఎం) పార్టీ ఎనిమిదవ మండల మహాసభను కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి మండల మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం)8వ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలలో 8వ మండల సభ జరపడం జరుగుతుందన్నారు. 8వ మండల మహాసభలో గత మూడేళ్లలో జరిగిన కార్యక్రమాలను సమీక్ష చేయడంతోపాటు, భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, మండల నాయకులు వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీటి రోడ్డు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-లింగాలఘనపురం
జనగామ కమాన్ నుండి జీడికల్ వరకు బీటిరోడ్డు మంజూరు ,తక్షణమే రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. జనగామ కమాన్ నుండి జీడికల్ వరకు వెళ్లేందుకు రోడ్డు గుంతల మయంగా మారడం వల్ల ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ , ఇతర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . కళ్లెము గ్రామంలో ఆసరా పెన్షనులు రేషన్ కార్డ్ సమస్యలను పరిష్కరించాలని గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జీడికల్ నుండి జనగాం కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. ఈ కార్యమంలో కళ్లెము సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, సిరిగిరి కిష్టయ్య, మబ్బు వెంకటేష్, ఎండి.అతియాసుల్తానా, కానుగంటి విజయ, తిప్పారపు లావణ్య, మేడ శోభ, తిప్పారపు ఉమేష్, దుక్కిపాటి మేరీ, మబ్బు హైమ, మబ్బు లీలావతి, మబ్బు సుజాత, సిరిగిరి నర్సమ్మ పాల్గొన్నారు.

సర్వే నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి


నవతెలంగాణ-పాలకుర్తి
రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి 30 తేదీ వరకు చేపడుతున్న కుల గణన సర్వే నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అశోక్ మాట్లాడుతూ ఇంటింటి కుల గణన సర్వేలో భాగంగా ఉపాధ్యాయులకు బోధనతర పనులు అప్పగించరాదని సూచించారు. కుల గణన పేరుతో ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడం సరికాదన్నారు.

బీసీలు యుద్ధానికి సిద్ధం కావాలి

నవతెలంగాణ-పాలకుర్తి
హక్కులు సాధించుకునేందుకు బీసీలు ఐక్యమై యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో-కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి బీసీ లకు పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార గాడిపెల్లి యాకన్నతో కలిసి బ్రహ్మచారి మాట్లాడుతూ జన గర్జన యుద్ధం అంటేనే బహుజన కులాల మహనీయులు సర్దార్ సర్వాయి పాపన్న, మరోజు వీరన్న, బీపీ మండల్, మహాత్మపూలే, చాకలిఐలమ్మ, కొండ లక్ష్మణ్ బాపూజీ, దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహులులాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని బీసీలు రాజ్యాధికారం కోసం న్యాయంగా యుద్ధం చేయాలని, ఇది బీసీలకు సరైన సమయమని అన్నారు. బీసీలకు,బహుజన ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కోవడానికి రాజ్యాధికారం సాధించుకోవాలనే అంశంపై చర్చించుకొనేందుకు నేడు ఆదివారం మిర్యాలగూడలో అందరం కలసి రాజ్యాధికార దిశగా అడుగులు వేద్దాం రండి అని బీసీలకు బ్రహ్మచారి పిలుపునిచ్చారు.

11న సీపీఐ(ఎం) పట్టణ మహాసభను జయప్రదం చేయండి

- జనగామ పట్టణ అభివృద్ధే సీపీఐ(ఎం) లక్ష్యం
- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్



నవతెలంగాణ-జనగామ
ఈనెల 11న జనగామ పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సీపీఐ(ఎం) 20వ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని 5వవార్డులో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి శాఖ కార్యదర్శి గుండె మల్లేష్ అధ్యక్షవహించగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ ఈ మహాసభలో మూడేళ్లలో సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలు,ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలు రూపొందించుటకు ఈ సభ జరుగుతుంది అన్నారు. జనగామ పట్టణ ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించి సభను జయప్రదం చేయాలని అన్నారు. జనగామ పట్టణంలో 5వ వార్డులో మౌలిక వసతులు రోడ్లు, అండర్ డ్రైనేజ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అన్నిరకాల పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, అండర్ డ్రైనేజీ నిర్మించాలని, దోమలు చెత్త చెదారం లేని జనగామ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు రాగల్ల అంజయ్య, పల్లెర్ల శంకర్, గుంటి పెల్లి బాలు, చింత బాబు, కర్రె శంకర్, తాళ్లపల్లి సైదులు, ములుగురి కుమార్, నల్ల యాకయ్య, కంటి అంజయ్య, బూడిద శ్రీకాంత్, జేరిపోతల యాకస్వామి, మేడ నరసింహులు, పసిలాది నరేష్, గంపల మహేష్, గణిపాక బిక్షపతి, బూడిద సంపత్, జోగు ప్రణయ్, నల్ల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ బృందానికి మెమోరాండం



నవతెలంగాణ-లింగాలఘణపురం
బీసీ సంక్షేమ సంఘం, యువజన విభాగం జనగామ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన బిసి కమిషన్ కి సూచనలు విజ్ఞప్తి తెలియజేస్తూ బిసి కమిషన్ బృందానికి మెమోరాండం బీసీ సంక్షేమసంఘం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషా ఖరారు చేసే అంశం పై బహిరంగ విచారణ బీసీ సంక్షేమ సంఘం , బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సురేష్, పండుగా హరీష్, నిమ్మల కుమార్, మేకల నటరాజ్‌యాదవ్, మారబోయిన శ్రీనివాస్‌యాదవ్, భాస్కర్, సిహెచ్ నాగేష్, శ్రీకాంత్, సాంబరాజు, యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు

కబడ్డీ పోటీలకు వేలేరు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-వేలేరు
మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదువుతున్న ఇట్టబోయిన గణేష్ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వేలేరు జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గౌరిశెట్టి రాజన్న తెలిపారు. అండర్ 17 బాలుర కబడ్డీ విభాగం ఎంపిక పోటీల్లో హనుమకొండ జిల్లా నుండి ప్రాతినిథ్యం వహించి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యా డన్నారు. ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి విద్యార్థి గణేష్‌ను అభినందించారు.

రాజ్యంగ సవరణతో బీసీ రిజర్వేషన్ పెంచాలి

నవతెలంగాణ-సుబేదారి
రాజ్యాంగాన్ని సవరణ చేసి బీ సి రిజర్వేషన్ పెంచాలని బీ సి సంఘాలు బీ సి కమీషన్ చైర్మన్ నిరంజన్ ను కోరాయి. ఈ సందర్భంగా తిరుణహరి శేషు మాట్లాడుతూ తమిళనాడులో 69 శాతం ఎలా ఇస్తున్నారో తెలంగాణలో కూడా అదే మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 50 శాతం క్యాప్ ను నుంచి తొలగించాలన్నారు. అలా అయితే 5వేల గ్రామ పంచాయతీలు బీసీలకు వస్తాయన్నారు. బీసీ వర్గీకరణ కూడా జరగాలని బీసీ లు ఎంబీసీలు సంచార జాతి అని కూడా ఉన్నాయని వాటిని కూడా గుర్తించా లని శేషు అన్నారు. మేదరి కులం నుంచి హనుమకొండ లో వెయ్యి కుటుం బాలపైన ఉంటామని జిల్లాల్లో వెదురు సబ్సిడీ మీద ఇవ్వాలని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-జనగామ
జనగామ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అసౌకర్యాలతో పేషెంట్లు అవస్థలు పడుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, పట్టణ కార్యదర్శి బోట్ల శ్రవణ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. శనివారం కేవీపీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించి పేషంట్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో మరుగుదొడ్లు సక్రమంగా లేవన్నారు. పేషెంట్లకు ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు.ఆసుపత్రిలోని సిటీ స్కాన్ రిపేర్‌కు వచ్చి సేవలు నిలిచిపోయి పదేళ్లుగా పేషెంట్లకు అందుబాటులో లేదన్నారు. అనేకమార్లు సిటి స్కాన్ ఏర్పాటుపై వైద్యాధికాలతో పాటు కలెక్టర్లకు ఎన్ని వినతులు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం యాదగిరి, నాయకురాలు పందిర్ల కళ్యాణి, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- నిల్వ చేసేందుకు ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- తాలు పేరుతో కోత వేస్తే సహించేది లేదు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యంకొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్.చౌహన్ అధికారులకు సూచించా రు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏచిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500లు బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.
జిల్లాలో రైస్‌మిల్లర్ల వద్ద తాలుపేరుతో ఎటువంటి ధాన్యంకోతలు విధించవద్దని కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలన్నారు. రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్‌మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసంబ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యంమన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దుల వద్ద తగుచర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.
ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ కుంట అభివృద్ధిపై దృష్టిసారించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి



నవతెలంగాణ-జనగామ
జనగామ పట్టణంలో పట్టణ ప్రజలకు వ్యాయామం ఆరోగ్యం అందిస్తున్న బతుకమ్మ కుంటలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయాలని అందు కోసం జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ప్రత్యేక దృష్టిపెట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి కోరారు. శనివారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా జనగామ బతుకమ్మ కుంటలో నుతంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను రెగ్యులర్ వాకర్స్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ బతుకమ్మకుంటలో ప్రజల దేహ దారుఢ్యాన్ని పెంపొందించడం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కానీ ఈపార్కు కు వచ్చే వందలాదిమందికి ఈ పరికరాలు సరిపోవు అన్నారు. మరిన్ని పరికరాలు ఏర్పాటుచేసి దానిని విస్తరించాలని అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ పెట్రోలింగ్ ఉదయం, సాయంకాలం పెట్టించాలని విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ కుంట ప్రాంగణంలో మౌలిక వసతులైన మంచినీరు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని అన్నారు. బతుకమ్మ కుంట పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండడానికి నిత్యం మున్సిపాలిటీ సేవలు అందించాలన్నారు.
ముఖ్యంగా రాత్రి వేళలో లైటింగ్ సరిగా రావడం లేదని, లైటింగ్ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. దానితో పాటుగా నిత్యం పర్యవేక్షణ ఉండే విధంగా సెక్యూరిటీ ఏర్పాటుచేసి పార్కును అభివద్ధి పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో మామిడాల లాజర్, ఎండబట్ల పరశురాములు, పబ్బా చంద్రశేఖర్‌గుప్తా, కేమిడి ఉపేందర్, టంతం రజిత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్ కాబోతున్న తెలంగాణ : ఎమ్మెల్యే కడియం

- ఎవరెందరో వారికి ఎంతో తేల్చిందుకే సమగ్ర సర్వే
- కేటీఆర్ నీ ఆస్తుల లెక్కలు చెప్పి పాదయాత్రకు ప్రయాణం కట్టు
- ఆర్ఎస్ గ్లోబల్ ప్రచారాన్ని తిప్పి కొట్టండి
- ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే దిశా నిర్దేశ కార్యక్రమం





నవతెలంగాణ-జనగామ
తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే దేశంలో రోల్ మోడల్ కాబోతుందని మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జనగామ జిల్లాలోని లింగాల గణపురం నెల్లుట్ల గ్రామ పరిధిలోని ప్రభారాంబ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)సర్వే పై దిశానిర్దేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నవంబర్ 6 నుండి సామాజిక సర్వే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది అన్నారు. 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్లు ఏర్పాట చేసి సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి రాహుల్ గాంధీ ఆలోచన ఉంటుంది అన్నారు. ఆయన ఆలోచనలు మేరకే రాష్ట్రంలో సమగ్ర కులవిజ్ఞాన జరుగుతుందన్నారు. సమగ్ర సర్వే తర్వాత దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ దేశానికి ఒక రోల్ మెడల్ కాపోతుంది అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాట్ చేయడం జరిగింది అన్నారు. 42 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్ల ఋణమాఫీ చేయవ లసి ఉండగా 22లక్షల మందికి రుణమాఫీ అందింది అన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామన్నారు.

కేటీఆర్ ఆస్తి లెక్క చెప్పి పాదయాత్రకు ప్రయాణం కావాలి

బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్ 2014 ఎన్నికల సమయంలో పొందుపరిచిన ఆస్తి, 2024 లో పొందుపరిచిన ఆస్తి వివరాల లెక్కను ప్రజలకు చెప్పి పాదయాత్రకు వెళ్లాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పదేళ్లలో నీ ఆస్తులు వేలకోట్లకు ఎలా పెరిగాయని కడియం ప్రశ్నించారు. రాష్ట్ర బిజెపిలో వారి మధ్య నాయకత్వ పోటీ నడుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం పైన బిజెపికి చిత్తశుద్ధి ఉంటే ఈ రాష్ట్ర నాయకులు తెలంగాణకు 50 వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి తమ నిజాయితీని నిరూపించుకోవాలన్నారు.
ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య పాల్గొని మాట్లాడుతూ ఇది కేవలం కులగణన సర్వే కాదు, ఇది సామాజిక సర్వే అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణలో రోల్ మోడల్ గా ఈ సర్వేనిర్వహించడం జరుగుతుందన్నారు.
ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలని కోరారు.సర్వేకు అందరూ సహకరించాలన్నారు. బీఆర్ఎస్ వారికి కమిషన్, కలెక్షన్, ఎలక్షన్ తప్ప ప్రజల అభివద్ధి తెలియదన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ కావాలని నిర్వహిస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ కోసం మేము పనిచేస్తాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ధైర్య సాహసాలతో సమగ్ర సర్వే చేయాలి అని నిర్ణయించారన్నారు. ఇంటింటి సమగ్ర సర్వేకు పార్టీ కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.
ఈ సమావేశంలో జనగామ ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీడికల్ బ్రహ్మోత్సవాలకు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్లు లో నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జిల్లా లోని లింగాల ఘన్పూర్ మండలంలో ఉన్న జీడికల్ శివాలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. జీడికల్ శివాలయం ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ అత్యంత పురాతన దేవాలయం గా పేర్కొన్నారు . నవంబర్ 14వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఘనంగా చేపడతామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయిస్తామన్నారు. అదేవిధంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు, మహిళలకు ప్రత్యేక భద్రత కల్పిస్తామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, పోలీస్ వారిచే భద్రత కు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు, వైద్య శిబిరములు నిర్వహణ, 108 వాహనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించి ఏర్పాట్లు చేపడతారన్నారు. బస్సు సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల కాలంలో నిరంతరంగా పర్యవేక్షణ ఉంటుందని, పరిశుభ్రత కొరకు అదనంగా శానిటేషన్ వర్కర్స్ ను ఏర్పాటు చేసి పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీవో గోపి రామ్, ఏసిపి బీమ్ శర్మ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారి వేణు మాధవ్ ,జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, జిల్లా వైద్య శాఖ అధికారి కే. మల్లికార్జున్ రావు, దేవాదాయ శాఖ ఈవో లు వంశీ, రాములు, అర్చకులు భార్గవాచార్య ఎక్స్ చైర్మన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల కాలువపై అక్రమంగా ఆయిల్ ఫామ్‌సాగు

- తెలంగాణ వ్యకాస ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్



నవతెలంగాణ-లింగాలఘణపురం
దేవాదుల కాలువతో సంబంధించి భూమిని అక్రమంగా కబ్జా చేసి ఆయిల్ ఫామ్ చెట్లు నాటిన బాధ్యులపై నవాబు పేట నుండి ఎల్ ఫోర్ వరకు ఆ కాలువపై నిర్మాణాలు జరిపిన రైతుపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ దేవాదుల కాలువ ప్రాజెక్ట్ తెలంగాణలో కీలకమైన నీటి పారుదల ప్రాజెక్టులలో ఒకటి. ఈ కాలువ ద్వారా పంటల సాగు కోసం నీటి సరఫరా జరగాలి. కానీ, కొందరు రైతులు ఈ కాలువ ప్రాంతంలో పామాయిల్ చెట్లు నాటడంవలన ఆ నీటి పారుదల ప్రాజెక్ట్ ప్రాముఖ్యత దెబ్బతింటోందని, కాలువ మీద నిర్మాణాలు సాగునీటి లభ్యతను ప్రభావితం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సమస్యపై జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కాలువపై నిర్మాణాలు, అలాగే ఇతర వ్యవసాయ దుష్ప్రభావాల వల్ల ఇతర రైతులకు తాగు సాగునీటి లభ్యత తగ్గుతుందని, ఈ నిర్మాణాలు వెంటనే తొలగించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌లో జనగామ జిల్లాలోని పలు గ్రామాల రైతులు కూడా మద్దతు తెలుపుతున్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినం



నవతెలంగాణ-నయీంనగర్
పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లడుతూ పరకాల మండలంలో ప్రతి గ్రామంలో దళితులపై కులం, మతం పేరుతో నీవు తక్కువ వాడివి , ఎక్కువ వాడివి అని కుల వివక్షత చూపెడుతున్నారన్నారు. వేలంపల్లిలో దళితస్మశాన వాటికకు నిధులు కేటాయించాలి అని, అంబేద్కర్‌సెంటర్‌లో స్కూల్, దళిత వాడ డ్రైనేజీ సంస్యల కై నిధులు కేటాయించాలని, ప్రాథమిక హెల్త్ సెంటర్ అన్నింటిలో సరియైన సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని కోరారు. అనంతరం తహసిల్దార్, ఎంఈఓ, పౌరహక్కుల దినాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పౌర హక్కుల దినం అనేది ప్రతి ఒక్క పౌరుడు ఎలాంటి కుల వివక్షత విభేదం లేకుండా అందరు సమానంగా జీవించాలని ,ఈ గ్రామంలో ఎలాంటి వివక్షత రూపాలు జరిగిన నేరుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లాంటివి నమోదు అయ్యేలా జాప్యం జరగకుండా చూడాలని , అలాగే అభివృద్ధి కోసం వచ్చే సంక్షేమ ఫలాలు అన్నింటిని దళితవాడలకి అందించే విధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని , మీరు కూడా ఓటుహక్కుని, ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలని , విద్యనిఅభ్యసించడంలో ముందుఉండాలని, విద్య ద్వారా కులవివక్షిత, అంటరానితనాన్ని రూపుమాపచ్చున అన్నారు. భవిష్యత్తులో ఈ పౌర హక్కుల దినాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంబాల రవీందర్, దోర్నాలకుమార్, రెవెన్యూ అధికారులు, ఆర్ఐ, గ్రామ కార్యదర్శి, పోలీస్ అధికారులు, డీలర్లు, ఆశ వర్కర్లు ,ఏఎన్ఎం గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కొట్లాడే సత్తాలేక గల్లీలో బీజేపీ విమర్శలు

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కళ్లెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘణపురం
బీజేపీ నాయకులకు ఢీల్లీలో కొట్లాడే సత్తా లేక గల్లీలో విమర్శలు చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య విమర్శించారు. శనివారం మండలంలోని కళ్లెం గ్రామంలో, మండల కేంద్రంలో, కుందారంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, మండలం నెల్లుట్లలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం కావ్య మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతీ రైతు చివరిగింజ వరకు కొనడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. బీజేపీ నాయకులకు ఢీల్లీలో రాష్ట్ర అభివృద్ధి గురించి కొట్లాడే సత్తా లేక గల్లీలో విమర్శలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తూ రైతులకు అండగా నిలుస్తుంటే బీఆర్ఎస్, బిజెపి పార్టీలు పోటిపడి విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. పదేళ్లరాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి చేసిన చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంపై ప్రజలపై బిజెపి నాయకులకు ఏమాత్రం ప్రేమ ఉన్న రాష్ట్ర అభివద్ధికి కేంద్రం నుండి 50వేల కోట్లు తీసుకొచ్చి అప్పుడు మాట్లాడండి అంటూ సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు రూ.500 బోనస్‌గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, జిల్లానాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, డి. నాగరాజు నాగేందర్, దిలీప్ రెడ్డి, నరసింగ రమేష్, పీఏసీఎస్ చైర్మన్‌లు ఉపేందర్, శ్రీశైలం, డైరెక్టర్లు నీలం మోహన్, శ్రీలత, రాజరవీందర్ రెడ్డి, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, తహసిల్దార్ రవీందర్, వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్లు ఐకెపి ఏపీఎం శంకరయ్య, నాయకులు అశోక్, రాజు, రామలింగం, గంగాధర్, ఆంజనేయులు, బాలరాజు, కృష్ణారెడ్డి, మధు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం లో స్వామి వారిని శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యుల డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు శ్రీహరి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాభివద్ధితో పాటు ఆలయానికి రోడ్డు, విద్యుత్ ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి

ధాన్యం కొనుగోళ్లపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాల్లో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్ చౌహన్ అధికారులకు సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసమావేశంలో డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీసీవో వెంకటేశ్వర్లు, డీఏవో వసంత, డీహెచ్ఎస్‌వో మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, ఆర్‌టీవో భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రూ.35 వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-తొర్రూరు

హైదరాబాద్ మల్లారెడ్డి కాలేజీ నందు ఇంజనీరింగ్ చదువుతున్న తేజస్వీనిరెడ్డి అటు విద్యలోనూ ఇటు క్రీడలలోనూ రాణిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన బల్గూరి తేజస్వినీ మహిళల జాతీయ స్థాయి ఫెన్సింగ్, కబడ్డీ క్రీడాకారిని. గతంలో ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించారు. ఈనెల 06 నుండి 11వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలలో మన తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొననున్నారు. ఈవిషయం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి దృష్టికి రాగా వారు తక్షణమే స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించడం మన బాధ్యత అని వెన్నెల ఫౌండేషన్ సారథ్యంలో రూ.ముప్పై అయిదు వేల ఆర్థికసాయం శనివారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసమావేశంలో వెన్నెల స్ట్రాటెజిక్, నెట్‌వర్కింగ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి బండి చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ సారంగం.. ప్రైవేటు ఆస్పత్రులు.. స్కానింగ్ సెంటర్ల తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రైవేటు ఆసుపత్రులన్ని తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం తాము అందించే వైద్య సేవలు తీసుకునే రుసుం వివరాలు ప్రదర్శించాలని మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం తెలిపారు. శనివారం మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణం లోని ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులన్ని తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుమును, ప్రతి హాస్పటల్ ఆవరణలో అందరికి కనిపించే విధంగా ధరల సూచికల బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, రోగ గ్రస్తులకు తగిన విధంగా సౌకర్యాలు కల్పించాలని, అవసర నిమిత్తమైన పరీక్షలు రాయాలని, అనవసరమైన పరీక్షలు రాయకూడదని పేర్కొంటూ, ఆస్పత్రిలో ఉన్న రికార్డులను ఐపీ, ఓపీ రిజిష్టర్‌లను పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తూ, గర్భస్థలింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ చేసినట్లయితే, చేపట్టిన వైద్యాధికారికి, ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, పీసీ, పీఎన్‌డీటీ యాక్ట్ 1994-1996 నిబంధనలను అనుసరించి మొదటి తప్పుకు రూ.10 పదివేల జరిమానా మూడు 3 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందన్నారు. రెండవ తప్పుకు ఐదు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.50 వేల జరిమానా విధించబడుతుందన్నారు. డాక్టర్ యొక్క పట్టా రద్దుకు సిఫారసు చేపడుతుందని హెచ్చరించారు. చట్ట విరుద్ధ మైన అబార్షన్స్ నిర్వహించినట్లయితే అట్టి యాజమాన్యాలు, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ అనుసరించి చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇట్టి తనిఖీల్లో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె.ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీరాజు, ఎల్ డి.కంప్యూటర్ అరుణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-కురవి



అక్టోబర్ 29 నుండి 30 వరకు ఏటూర్‌నాగారం లో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో అండర్ 17 సంవత్సరాల విభాగం కబడ్డీలో ప్రథమ స్థానం అండర్-14 సంవత్సరాల విభాగంలో ద్వితీయ స్థానం గెలుపొంది అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కురవి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి.బాలు తెలిపారు. కబడ్డీ క్రీడల్లో డి.నవ్య బి.లావణ్య, బి.అశ్విని. ఆర్చరీలో వి.దివ్య, బి స్వప్న అథ్లెటిక్స్‌లో డి.స్వప్నలు ఎంపికయ్యారు. వీరిని తీర్చిదిద్దిన పాఠశాల పీఈటీ బి.సుశీల, పీడీ అనిల్‌కుమార్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాలు అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌డబ్ల్యూ ఎం సునీత, ఉపాధ్యాయ బృందం ఆర్ అమర్ సింగ్, వెంకన్న సీహెచ్ రవి, జి. ధర్మ శ్రీను, గోవర్ధన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గార్ల:



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7న పాఠశాల, మండల స్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంఈవో మంకిడి వీరభద్రరావు అన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జేవీవీ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దక్పథాన్ని పెంచడం కోసం జేవీవీ కృషి అభినందనీయమని, సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు జన విజ్ఞాన వేదిక వంటి సంస్థల అవసరం ఉందని చెప్పారు.ఈకార్యక్రమంలో జేవీవీ మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు టీటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోతు శివ, జేవీవీ గౌరవాధ్యక్షులు ఎడ్ల అప్పయ్య, పాఠశాల హెచ్‌ఎం శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జి.వీరన్న, కన్వీనర్ జె. వీరస్వామి, సీహెచ్.రమేష్, ఎం.బుచ్చ, జి.వీరు, ఎ.రాము, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలి

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:



త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి ఉపాధ్యా యులను కోరారు. శనివారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన సమావేశంలో ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లా డారు. 28 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెప్పారు. సీపీఎస్ రద్దు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన 317 జీవో బాధితులకు న్యాయం చేయడం కోసం సేవలందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు శివరాత్రి అంజయ్య, బిల్ల నరేందర్ రెడ్డి, విద్యాసాగర్, యాకూబ్‌పాషా, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజలింగం, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, సురేష్ , శ్రీనివాసరావు, హైమ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం..



ప్రభుత్వ విప్ రామచంద్రానాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన వాగ్దానంలో భాగంగా బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ కులగణన చేసు న్నట్లు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కులగణన సమీక్ష సమా వేశం జరి గింది. డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహ బూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈకులగణనకు సంబంధించి నటు వంటి విషయాన్ని మనం లోతుగా ప్రశ్నిం చాల్సిన విషయం ఉందని, ఎందుకంటే డిక్లేరేషన్ సభలో ఏదైతే కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన విధంగా దానిలో భాగంగానే స్థానిక సంస్థలకు ముందే ఈబీసీ కులగణన చేయడం చరిత్రలోనే ఒక పెను సంచలనమని, ఇచ్చిన మాట చెప్పినట్టు నెరవేర్చే ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే నన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి బలమైన సాంస్కృతిక పునాది అయిన కులం, చివరిసారిగా 1931 లో భారత జనాభా గణనలో చేర్చబడింది. కుల గణన అంటే ఏమిటి? కుల గణన అనేది భారతదేశ జనాభాలో కులాల వారీగా విభజించడాన్ని చేర్చడం. ఈ జనాభా వ్యాయామం నిర్దిష్ట ప్రాంతం లేదా దేశంలోని వివిధ కుల సమూహాల పంపిణీపై సమగ్ర డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్ట నున్నారని, తెలంగాణలో నవంబర్ 6 నుంచి కులగణన ప్రక్రియను ప్రారంభించనున్నారని తెలిపారు. కులగణనతో బీసీల్లో పెను మార్పులు రాబోతు న్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని ఎమ్మెల్యే మురళీనాయక్ చెప్పారు. . ఈకార్య క్రమంలో కేస ముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, అఖిలపక్షల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోడీ మెడలు వంచాలంటే కులగణన జరగాలి

నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్

నవతెలంగాణ- మరిపెడ



కులాలు, మతాలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న నరేంద్ర మోడీ మెడలు వంచాలంటే దేశంలో కుల గణన జరగాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామ చంద్రనాయక్ అన్నారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి సమా వేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌తో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్రనాయక్ పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలో అనేకమైన మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. నెహ్రూ గాంధీ నాయకత్వంలో పంచవర్ష ప్రణాళిక తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందిరా గాంధీ పరిపాలనలో నిజమైన పేదోడికి న్యాయం జరిగే విధంగా గరీబ్ హటావో పథకం ద్వారా భూమిలేని వారికి భూములు పంచడం జరిగిందన్నారు. రాజీవ్ గాంధీ పరిపాలనలో దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. దేశంలో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జోడు పాదయాత్ర నిర్వహించి బిజేపీ విధానాలను ఎండగట్టినట్లు తెలిపారు. వారి పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను చూసిన ఆయన దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కోరుకున్నట్లు ఆయన దేశ ప్రజలకు గత ఎన్నికల్లో హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీస్సులతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం అన్ని కులాలకు చెందిన కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నవంబర్ 6 నుండి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు అందరూ వెంట ఉండి సమగ్రమైన సర్వేను అందించాలని కోరారు.

సమగ్ర సర్వేను దాచిపెట్టిన కేసీఆర్

మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ చేపట్టిన సమగ్రమైన సర్వే చేసిన తర్వాత ప్రజల ముందు ఉంచకుండా కేసీఆర్ దాచి పెట్టారని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ విమర్శించారు. బీసీల రిజర్వేషన్ శాతాన్ని చూసి సహించలేని కెసిఆర్ 10 ఏళ్ల బీసీ కులాల రిజర్వేషన్ శాతాన్ని బయటికి రాకుండా తొక్కి పెట్టారని ఎద్దేవా చేశారు. ఈసర్వే ద్వారా అనేకమంది బీసీ కులాలకు చెందిన వారికి రిజర్వేషన్ శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ఎప్పుడో చేసిన కులగణనవల్ల అనేక మందికి అవకాశాలు ఉన్నా పదవులు తగ్గకుండా కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో కార్యకర్తలు క్రమశిక్షణగా సర్వేను పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులకు సహకరించాలని. అంతేగాక సోషల్ మీడియాలో కార్యకర్తలు యాక్టివ్‌గా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, బట్టు నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలుమల్లు, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కే అఫ్జల్, నాయకులు కాలం రవీందర్ రెడ్డి, బండి శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, గునుగంటి కమలాకర్, మురళీధర్ రెడ్డి, అంబటి వీరభద్రం, హనుమ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు అనిల్, గుండగాని వేణు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ సంకల్పం

ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ధాన్యం విక్రయాల్లో రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి, గరిష్ట మద్దతు ధరను పొందాలన్నారు. సన్న ధాన్యం క్వింటాకు ప్రభుత్వం రూ.500 బోనస్ గా ఇవ్వబోతుందని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు పార్టీలకతీతంగా ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు



సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూనాయక్, తహశీల్దార్ మహేందర్, వ్యవసాయాధికారి గుగులోత్ స్వామి, సీఈవో మురళీ, కాంగ్రెస్ నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, దాసరి శ్రీనివాస్, ఓరుగంటి సతీష్, దుంపల కుమారస్వామి, బొమ్మెరబోయిన రాజు, రవీందర్‌రెడ్డి, హరికృష్ణ, ఉప్పలయ్య అనపురం రవి, వెంకన్న సీతారాం, ఎండీ జాను, వినోద్, సంపత్, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి..

కార్యాచరణతో ముందుకు సాగుదాం సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



అమరుల త్యాగాలు మరువలేనివని, కార్యాచరణతో ముందుకు సాగుదామని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపంలో చిన్నగూడూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మూడు మండలాలకు సంబంధించిన సీపీఐ(ఎం) ఏడవ మహాసభలు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, సీఐటీయూ మండల అధ్యక్షుడు హుస్మాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం) పార్టీ జెండా ఆవిష్కరణ రైతు సంఘం నాయకుడు ఎనగండ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాధుల శ్రీనివాస్ మాట్లాడారు. మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా సంపాదించిన నల్లధనాన్ని వెలికి తీస్తామని చెప్పి మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ అన్నిటింటిని మరిచిపోయిందన్నారు. పేదల నెత్తిన పెను భారాన్ని మోపుతున్నారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ముందస్తు కార్యాచరణలతో ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్వాల వీరన్న, కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరన్న, కొమ్మినేని రాజేశ్వర్, రైతు కూలీ సంఘం నాయకులు సోమిరెడ్డి, సీఐటీయూ మండల అధ్యక్షుడు ఉస్మాన్ తదితరులు ఉన్నారు.

నేడు నిర్వహించే మండల మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో ఆదివారం నిర్వహించే సీపీఐ(ఎం) పార్టీ 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ. యాకూబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తూరు గ్రామంలో నిర్వహిస్తున్న మండల మహాసభకు పార్టీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, గ్రామ పార్టీ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈమహాసభ గ్రామంలోని వైవీ నగర్ పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈమహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్యలు హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



రోడ్డు వేశారు.. బ్రిడ్జి మరిచారు.!

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. రైతుల పాలిట శాపం.. దారి లేక ధాన్యం అమ్ముకోలేని పరిస్థితుల్లో రైతులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆరుగాలం పంట పండించిన రైతుకు అన్ని వ్యవహారాలు చక్కగా ఉంటేనే రైతుకు నాలుగు రూపాయల లాభం వచ్చేది. ఏ ఒక్కటి తక్కువగా ఉన్నా రైతు పండించిన పంట నీటిపాలే.. వివరాల్లోకి వెళితే మండలంలోని అమ్మాపురం నుండి కంఠాయపాలెం గ్రామానికి మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు పోశారు. కాని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా బ్రిడ్జి వేయడం మరిచారు. కంఠాయపాలెం గ్రామ శివారులోని అమ్మాపురం గ్రామ వ్యవసాయ రైతులు ఉన్నారు. తాము పండించిన పంటను అమ్ముకోవాలంటే కంఠాయపాలెం గ్రామానికి వెళ్లాల్సిందే కాని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా బ్రిడ్జి నిర్మాణం కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. 2021 సంవత్సరంలో రూ.రెండు కోట్ల 95 లక్షలకు సృజన కన్‌స్ట్రక్షన్ టెండర్ వేసి టెండర్ రాగానే పనులు చేయకుండా మూడు సంవత్సరాలుగా రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఇక్కడ రైతులు తమ పంటను ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలు కంఠాయపాలెం గ్రామంలో ఉండడంతో ధాన్యాన్ని కొనుగోలు సెంటర్‌కు తరలించాలంటే తొర్రూర్ మీదుగా కంఠాయపాలెం గ్రామానికి వెళ్లాల్సి వస్తుంది. ఇంత దూరం ట్రాక్టర్ కిరాయిలు, డీసీఎంల కిరాయిలు రూ.2000 నుండి 3 వేల వరకు చొప్పున రైతులకు తడిసి మోపెడవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి..

డొనుక ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ



బ్రిడ్జి నిర్మాణానికి సృజన కన్‌స్ట్రక్షన్ వారు రూ.రెండు కోట్ల 95 లక్షలకు 2021లో టెండర్ వేసి టెండర్ పనులు దక్కించుకొని పనులు చేయకుండా అటువైపుగా ఉన్న అమ్మాపురం రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సృజన కన్‌స్ట్రక్షన్‌ను బ్లాక్ లిస్టులో పెట్టి నూతన టెండర్ వేసి పనులను వేరే కాంట్రాక్టర్‌కు ఇచ్చి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు న్యాయం చేయాలి. దీనిపై గతంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి రైతుల తరపున వినతి పత్రం ఇచ్చామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే స్పందించి రైతులకు బ్రిడ్జి నిర్మాణం అయ్యేవిధంగా చూసి రైతులకు న్యాయం చేయాలి.

ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకుంటున్నాం..

పులిగుజ్జ బాలయ్య, రైతు అమ్మాపురం



బ్రిడ్జి నిర్మాణం కాకపోవడంతో పొలం దగ్గరికి వెళ్లాలంటే ధాన్యాన్ని తరలించాలన్నా, మందు బస్తాలు, కూలీలు పొలం దగ్గరికి పోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నాం. వరి ధాన్యం అమ్ముకోవాలంటే బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో పండించిన ధాన్యాన్ని ఐకేపీ పీఏసీఎస్ కొనుగోలు సెంటర్ కంఠాయపాలెం గ్రామంలో ఉండడంతో ధాన్యాన్ని తరలించాలంటే ఇబ్బందులు పడుతుండడంతో గత్యంత్రం లేక ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నాం. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలి.

సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-గూడూరు

గిరిజన విద్యార్థుల బాగోగుల దృష్ట్యా పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం పట్ల దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ హేమంత్‌నాయక్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హేమంత్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో మెనూ చార్జీలు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈంసదర్భంగాగిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శరత్, గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మిలు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, డిప్యూటీ వార్డెన్ రవికుమార్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జేవీవీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మున్సిపల్ కేంద్రంలో విస్తృతంగా జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మూఢనమ్మకాలు పారదోలాలని, ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంత్రాలు చేతబడులు వంటివి గ్రామాలలో ప్రజలు నమ్మొద్దన్నారు. మండలంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ డి.సైదులు, మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్, సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. అంతేగాక సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందానికి సభ్యత్వాలను అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. ఈకార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జనార్ధనా చారి, చెకుముకి కన్వీనర్ సుభాన్, కోశాధికారి లాల్ చంద్, పర్యావరణ కన్వీనర్ మంగు, సామాజిక న్యాయం విభాగం శ్రీశైలం, సమతా కన్వీనర్ రాజకుమారి, కార్యదర్శి స్వప్న, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ వంకాల పాటి తిరుమలరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.





డీఎంహెచ్‌ఓకు ఘన సన్మానం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా నూతన డీఎం,హెచ్ఒగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బీ సాంబశివరావును తెలంగాణ కాంట్రాక్ట్ డాక్టర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్. భరత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు విజయ వంతం చేయాలని కోరారు. డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్.ఎస్.భరత్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అఖిల్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వనమాల, డాక్టర్ నాగరాణి, డాక్టర్ రుచిత, డాక్టర్ మమత, డాక్టర్ షారోన్, డాక్టర్ పల్లవి, డాక్టర్ భవాని తదితరులు పాల్గొన్నారు.



గంజాయి, నేరాలపై అవగాహన

నవతెలంగాణ-వర్ధన్నపేట

గంజాయి, ఇతర నేర అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై రాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం రాత్రి స్థానిక ప్రజలకు ప్రయాణికులకు గంజాయి, ఇతర నేర చర్యలు, అసాంఘిక కార్యకలాపాల పై అవగాహన కల్పించారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు.కార్యక్రమంలో స్థానిక పట్టణ ప్రజలు ప్రయాణికులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



స్నేహితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామంలో ఏడవ తరగతి 1994-95 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు తమ తోటి బాల్య మిత్రులైన పోతుగంటి రమేష్ మరియు జ్యోతి తండ్రి పోతుగంటి వెంకటాచారి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం బాల్య మిత్రుల కుటుంబాన్ని పరామర్శించి, రూ.16వేలు ఆర్థిక సాయం అందించి, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు, అమడగాని రాజుయాదవ్, జుట్టుకొండ కర్నాకర్, పడిదల ఆనందరావు, వడ్డే దుర్గయ్య, తోపుచర్ల అనిల్‌రావు, సదానందం, పట్టాపురం రాజు, మార్గం రవీందర్, అమడగాని రమేష్, కర్మిల రాజురావు, గారే రవి, పోకల కుమార్, బాల్లె రవి, నాల్లం రాజు, కొంగ రాజు, సుజాత పాల్గొన్నారు.



డీసీఎ వ్యాన్‌లో మంటలు

నవతెలంగాణ-గీసుకొండ

ఉత్తరప్రదేశ్ నుంచి బెంగళూరుకి ట్రాన్స్‌పోర్టు చేస్తున్న అగరవత్తుల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్‌లో మంటలు చెలరేగిన ఘటన మండలంలోని కొనాయమాకుల వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డీసీఎం ముందు భాగంలో రాడ్డు వెల్డింగ్ చేస్తున్న క్రమంలో డీసీఎం వాహనం బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ అయి ఒకటేసారి మంటలు చెలరేగి డీసీఎం వాహనంలో ఉన్న అగర్వత్తులకు సంబంధించిన పదార్థం మొత్తం, డీసీఎం వాహనం ఇంజిన్ భాగం పూర్తిగా ఖాళీపోయింది. ఫైర్ ఇంజన్‌కు సంచారం అందించి మంటలు అర్పించినట్టు ఎస్సై కుమార్ తెలిపారు. మంటలు ఆర్పిన అనంతరం చుట్టుపక్కల నివసించే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



మెస్‌చార్జీలు పెంచడంపై హర్షం..

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రం పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నర్సంపేట

మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం పట్ల హర్షం వెలుబుచ్చుతూ విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శనివారం పట్టణంలోని గిరిజన గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు సంబురాలను పంచుకున్నారు. మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంగీత్ సాగర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని వేడుకోలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద నుంచి పర్వతాల శివాలయం వెళ్లే దారిలో... పట్వారీ సోమనాదం ఇంటి వద్ద రోడ్డు పొడుగునా పెద్ద గుంత ఏర్పడడంతో అటుగా వెళ్లే వాహనదారులు, రైతులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక బస్టాండ్



పక్కన సైతం రోడ్డు గుంతల మయంగా మారింది. చిన్న వర్షం పడితే బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. గుంతలు పడిన రోడ్డును అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్యలపై పోరాడే 'అలుగుబెల్లి'ని గెలిపించండి

నవతెలంగాణ-నర్సంపేట

ఉపాధ్యాయ అధ్యాపక సమాజం కోసం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి కోరారు. శనివారం పట్టణంలోని వల్లబ్ నగర్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, జెడ్పీ పాఠశాల (మోడల్)లో నిర్వహించిన సమావేశంలో రవి మాట్లాడుతూ శాసన మండలి సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ఏకైక ప్రతినిధి నర్సిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల అధ్యాపకుల పక్షపాతిగా పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే ప్రజా నాయకుడిగా ఎన్నో సమస్యలపై శాసనమండలిలో తమ వాయిస్‌ను ఫోకస్ చేసి ప్రభుత్వాన్ని నిలదీసిన ఏకైక ఎమ్మెల్సీ గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించుకోవడం కోసం కృషి చేయడానికి రెండోసారి గెలిపించుకొని ప్రభుత్వ బడుల పరిరక్షణకై పోరాడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నెల 6లోపు తమ ఓటును నమోదు చేసుకొని నర్సిరెడ్డిని మొదటి ఓటును ఇచ్చి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిరంతరం పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారంకై



ఉపాధ్యాయులు సముచిత ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, రమేష్ ప్రధాన కార్యదర్శి సజన ప్రసాద్, కోశాధికారి ఎం డీ రవూఫ్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్, మండల బాధ్యులు ఈ చంద్రశేఖర్ ఎండీ రాయబోస్ వల్లబ్ నగర్ జెడ్పిహెచ్ఎస్ మోడల్స్ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో కమ్యూనిస్టులదే భవిష్యత్తు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రానున్న రోజులలో కమ్యూనిస్టులదే భవిష్యత్తు అని, వెనిజుల, శ్రీలంక మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తథ్యమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం శివనగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో దామెర కృష్ణ అధ్యక్షతన సిపిఐ శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ సీపై ఆవిర్భవించి వందేండ్లు కావస్తున్న సందర్భంగా దేశంలో గ్రామ గ్రామాన వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రాల హక్కులను వరించడానికి, పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం దేశంలో బిజెపి పార్టీ జమిలి ఎన్నికల విధానాన్ని తీసుకువస్తుందన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న స్థానిక



సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ సత్తా చాటాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా నాయకులు పనస ప్రసాద్, దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, గుండె బద్రి, తోట చంద్రకళ, తాళ్లపల్లి రోహిళ, కందిక చెన్నకేశవులు, గన్నార రమేష్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

వ్యవసాయ బావుల వద్ద ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా శనివారం పొలంబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కల్లెడలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఈ భిక్షపతి పాల్గొని పలు సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద రోజు రోజుకు జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రతీ రైతు బాధ్యతగా తీసుకోవాలన్నారు. రైతులు కరెంట్ మోటార్‌లు ఆన్ చేస్తున్న సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు కరెంట్ మోటార్‌లకు కెపాసిటర్‌లు తప్పకుండా బిగించుకోవాలని, ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఏడిఈ తిరుపతినాయక్, ఏఈ శ్రీధర్, లైన్‌ఇన్స్పెక్టర్ సదానందం, విద్యుత్ సిబ్బంది కిషన్, బీక్యా నాయక్, రవి, శ్రావణ్ పాల్గొన్నారు.

బీసీ కులగణనకు బీసీసంఘం పూర్తి మద్దతు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీసీ కులగణనకు బీసీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ అన్నారు. బీసీ కులగణన గూర్చి ప్రజల అభిప్రాయ సేకరణనిమిత్తం జిల్లా హనుమకొండ,వరంగల్‌జిల్లాల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్‌లు వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీల పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షే మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ బీసీల సమస్యల పైన మాట్లా డుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉన్నది. దేశవ్యాప్తంగా అనేక బీసీ సంఘాలు బీసీ కులగణన చేపట్టి వారి జనాభా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలో సమా న వాట కల్పించాలని అనేక సంవత్సరాలుగా బీసీ సంఘాలు ఉద్యమాలు చేస్తున్న కేంద్రంలో అధికారం లో ఉన్న ఏ రాజకీయ పార్టీ కూడా బీసీల విన్నపాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే బీసీల కులగణన చేపట్టి స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్వయంగా ఏఐసిసి అధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ కులగణన కోసం జీఓ నెంబర్ 18 ఇచ్చి 3 నెలలో బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలో 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజే శారు. అలాగే హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డికి వినతి పత్రం ద్వారా, త్వరగా కులగణన పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, రా ష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 50శాతం నిధులు ఇవ్వాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నుండి బీసీలను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, అరగంటి నాగరాజ్, బీసీ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, అనుమాండ్ల విద్యాసాగర్, పంజాల మధు, కాశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజం కోసం పోరాడుదాం

సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో దోపిడీ పీడన లేని సమ సమాజం కోసం చేసిన పోరాటంలో నేల రాలిన అమరుల ఆశయ సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్, మండల వెంకన్నలు పిలుపునిచ్చారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవం లో భాగంగా శనివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో సంద్రలగూడెం నుండి కంబాలపల్లి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభకు పార్టీ సబ్ డివిజన్ నాయకులు జంగిలి సోమనర్సన్న, మాదారపు నాగరాజుల అధ్యక్షతన సురేషన్న, సైదులు సంస్మరణ బహిరంగ సభను నిర్వహించారు. ముఖ్య వక్తలుగా కె.గోవర్ధన్, మండల వెంకన్నలు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అనేకమంది అమరులైనారన్నారు. సమాజ స్థాపన కోసం దున్నే వాడికే భూమి కావాలనే లక్ష్యంతో పీడిత రాజ్యం రావాలని కోరుకున్న అమరుల



ఆశయాలను తుదకంట ముందుకు తీసుకు పోదామని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, సబ్ డివిజన్ కార్యదర్శులు గుజ్జు దేవేందర్, సామ పాపయ్య జిల్లా , డివిజన్ నాయకులు బట్టు భిన్నమ్మ, తెలబోయిన లక్ష్మయ్య, బోనగిరి మధు, చైతన్య అశోక్, మహేష్, రవి, లింగంపల్లి లింగన్న, మధు, ఎండీ.జబ్బార్, కళ్ళ వెంకటరెడ్డి, సత్యం, కుక్కమూడి యాకయ్య, విజయ్, సుస్మిత్, రమ, కల్పన, మునిత, అనిత, పద్మ, తిరుపతిలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంపై పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మత్తు పదార్థాల వినియోగంపై పోస్టర్‌ను శనివారం మండలంలోని కంఠాయపాలెం ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ గంజాయి తదితర అలవాట్లు దూరం చేసుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించ గలుగుతారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్, అశోక్, సుధాకర్, మోహన్ అలి, నాగరాజ్, నర్మద, శ్రీనివాస్, రామన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మటన్ షాపు నిర్వాహకుడికి జరిమానా

నవతెలంగాణవరంగల్

నిబంధనలకు విరుద్ధంగా శనివారం మాంసం విక్రయించినందుకు గాను నర్సంపేట రోడ్‌లో గల ఏ-1మటన్ షాపు నిర్వాహకునికి జరిమానా విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యధికారి డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ సూపర్వైజర్ పి భాస్కర్ ఆధ్వర్యంలో నగర పరిధి లోని నర్సంపేట్ రోడ్‌లో గల ఏ-1 మటన్ షాపు నిర్వాహకుడు మాంసం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు ఆ షాపును తనిఖీ చేసి మటన్ షాపు యజమానికి రూ.3వేల జరిమానా విధించినట్టు తెలిపారు. కార్యక్రమంలొ సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను, జవాన్లు నాగరాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





బాధితుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్ట తండాకు చెందిన గుగులోతు అఖిల్ బైక్ అదుపు తప్పి పడగా వరంగల్ బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి అతనికి మనో ధైర్యం కల్పించారు. బాలాజీ హాస్పిటల్ డాక్టర్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్‌నాయక్, మాజీ ఎంపిటిసి మహమ్మద్‌అలీ, మాజీ ఉప సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

జనాభా థమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి

బీసీ కమిషన్‌కు వినతిపత్రాలు అందజేత

నవతెలంగాణ వరంగల్

దేశానికి స్వాతంత్రం వచ్చి 77ఏళ్ల అయినప్పటికీ కూడా బీసీలు వెనకబడినారని బీసీ కమిషన్ నిరంజన్‌కు బీసీ కుల సంఘాల నాయకులు వినతిపత్రాలు అందజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో బీసీ కమిషన్ కోమినత పత్రాలు అందజేసి అనంతరం వారు మాట్లాడారు.

పెరిక కులానికి జన్మ పరిశ్రమను కేటాయించాలి: పెరిక కుల సంఘం జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్



పెరిక కులాలకు జన్మ పరిశ్రమను కేటాయించి. బీసీ బీ నుండి పెరిక కులాన్ని బీసీ ఏ లోకి మార్చాలి. రాష్ట్ర జిల్లా మండలాల్లో కమ్యూనిటీ హాల్స్ ను ఏర్పాటు చేయాలి. నామినేటెడ్ పోస్టులలో పెరిక కులానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

రాష్ట్ర ఆదాయంలో సమ నిష్పత్తి లో పంచాలి : తెలంగాణ బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి డాక్టర్ బయ్య సాంబమూర్తి



బీసీఏ గ్రూపులోని 57కులాలకు రాష్ట్ర ఆదాయంలో సమ నిష్పత్తిలో పంచి ఆర్థిక వివక్షత లేకుండా చూడాలి. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ లలో నియామక పోస్టులకు బీసీఏలకు తగిన స్థానం కల్పించారు. కొత్త కులాలను ఇతర గ్రూపులో కలిపినప్పుడు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి.

కుల గణన ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి : మాజీ కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్



కుల గణన ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలని మాజీ కుడా చైర్మన్ సుందర్‌రాజ్ అన్నారు. 50శాతం ఉన్న రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టును ఒప్పించి, రిజర్వేషన్‌ను పెంచుతామని నమ్మకంగా మాట ఇవ్వాలి. కుల గణన చేసుకోవడానికి ముందుకు వస్తారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏండ్లు అయిన ఇంకా దీనస్థితిలో ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బీసీలకు టికెట్స్ ఇచ్చిన ఎన్నికల్లో గెలువడానికి ఖర్చు విపరీతంగా పెడుతున్నారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బరిలో నిలిచిన అభ్యర్థులు పెట్టే ఖర్చును నియంత్రించాలి.

ముదిరాజ్‌లకు సమన్యాయం కల్పించాలి : ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్

ముదిరాజ్‌లకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, రంగాలలో ముదిరాజ్ కులం వెనుకకు నెట్టి వేయ బడింది. కడు పేదరికంలో జీవన పోరాటం చేస్తూ జీవిస్తున్నారు. బీసీఎలో కలిపి తెలంగాణలో 100కు 80 శాతం మత్స్య వత్తిలో జీవిస్తున్న ముదిరాజ్ కులాన్ని బీసీడీ గ్రూపులో కలిపి తమ జాతికి తీరని అన్యాయం చేశారు. ఇప్పటికైనా ముదిరాజ్‌లను బీసీఏలో చేర్చాలి.

ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి : దూదేకుల కుల సంఘం నాయకులు డాక్టర్ రాజమహమ్మద్

ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా భాషా పరంగా వెనుకబడిన దూదేకుల కులస్తులను ఆదుకొనుటకులను తగు చర్యలు తీసుకోవాలి. బీసీబీలో చేరినప్పటికీ ఎలాంటి ప్రయోజనం కలగటం లేదు. ప్రతి ఒక్క కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. వక్ఫ్ బోర్డులో ముస్లిం వర్గాలతో పాటు బీసీ బీలకు కూడా సముచిత స్థానం కల్పించాలి. మైనార్టీ సంక్షేమ పథకాల ద్వారా దూదేకుల కులానికి కూడా లబ్ధి చేకూర్చాలి.



మాల మాదిగలను విడగొడుతున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-కురవి

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహాపాదయాత్ర చేపట్టిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ యాత్ర శనివారం కురవికి చేరుకుంది అయ్యగారి పల్లిలో ప్రారంభమైన పాదయాత్రలో రథసారథి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌కి మండల మాలలు కలుపుకొని ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మేళ తాళాలు డప్పు చప్పుళ్లతో అయ్యగారి పెల్లి నుంచి కురవి ప్రధాన రోడ్డు గ్రామపంచాయతీ, నుండి తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు నినాదాలతో మహిళలు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, బెజ్జం రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం ప్రేమ్‌కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కందుకూరి వెంకటాద్రి, బూర్గుల రమేష్, బొడ్డు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కలగూర నాగరాజు, కురవి మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న, గ్రామ అధ్యక్షుడు కామెండ్ల ఆనందం, మండల కార్యదర్శి బూర్గుల ఉపేందర్, జిల్లా మాజీ కార్యదర్శి దెబ్బటి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కలగూర నాగరాజు, మాల సీనియర్ నాయకులు దెబ్బటి నారాయణ, తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, కురవి మండల అధ్యక్షులు గండమాల రోశయ్య, మండల ప్రధాన కార్యదర్శి కమటం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

ఆర్‌టీవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, నాయకులు ఘనంగా సన్మానం..

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా రవాణా శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.శ్రీనివాస్‌ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ.చాంద్‌పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్‌యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జన్ను రవి, ఇంచర్ల పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, ములుగు పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు, మంత్రి సీతక్క పీఆర్‌వో బొమ్మకంటి రమేష్, లక్కీ, రామకృష్ణలు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారిని కలిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి

నవతెలంగాణ-ములుగు



ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి గాను ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇతర బోధనా ఫ్యాకల్టీలు ఉమ్మడి వరంగల్ -ఖమ్మం- నల్గొండ జిల్లాలలో దాదాపుగా 48,000 మంది ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు చాలా తక్కువ స్థాయిలో నమోదు అయిందని సీపీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి శనివారం ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి వివరించారు. కేవలం 15,121 మంది మాత్రమే వారి యొక్క ఓటును నమోదు చేసుకున్నారన్నారు. డాక్టర్ కొలిపాక వెంకట స్వామి ఎక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, ఎమ్మెల్సీ సీపీఎస్ అభ్యర్థి ఎలక్షన్ కమిషన్, ప్రభుత్వ కార్యదర్శి సి.సుదర్శన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ స్కూల్స్, ప్రైవేట్ కళాశాలల్లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, ప్రొఫెసర్లు, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా తమ ఓటును నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తమ ఓటు వేయడానికి అర్హులైన పైన పేర్కొన్న ఉద్యోగుల సమూహాలలో అర్హత ప్రమాణాలు, ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి అవగాహన శిబిరాలు, సమావేశాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆర్డర్ జీవో ఎంఎస్ నెం.49 ప్రకారం అర్హులైన వారందరిని ఎన్‌రోల్‌మెంట్ అయ్యేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసన మండలి ఓటరు నమోదు చాలా తక్కువ కావడానికి కారణాలు బతుకమ్మ పండుగ, దసరా సెలవుల సెలవులు (15 రోజులు), దీపావళి ఐదు రోజుల పండుగల కారణంగా అక్టోబర్ నెలలో పనిదినాలు తక్కువగా ఉండటం వలన తక్కువ స్థాయిలో ఓటు నమోదుకు మరో కారణమని ఎలక్షన్ కమిషన్‌కు డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఎక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, సీపీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తెలిపారు. ఓటర్ల నమోదుకు చివరి తేదీని పొడిగించాలని అర్హులైన ఇంకా నమోదు చేసుకోని వారి తరపున ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తమను తాము ఓటర్లుగా నమోదు చేసుకొనుటకు పైన పేర్కొన్న వర్గాల ఉపాధ్యాయుల నియోజకవర్గ, జిల్లా స్థాయి అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా విన్నవించారు.

శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయం ఆవరణలో చెత్త కుండీల ఏర్పాటు



నవతెలంగాణ-ములుగు

కొత్తూరు గ్రామంలోని దేవుని గుట్ట వద్ద పురాతన ఆలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో, మెట్ల మార్గం ద్వారా ఆలయం వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవుని గుట్ట దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా శనివారం డస్ట్ బిన్‌లు (చెత్త కుండీలు) ఏర్పాటు చేశారు. కొత్తూరు గ్రామ గ్రామపంచాయతీ కార్యదర్శి మోట పోతుల కృష్ణ కాంత్ ముఖ్య అతిథులుగా, గ్రామ పెద్దలు దేవస్థాన కమిటీ పాలకమండలి సభ్యులు గ్రామస్తులు హాజరై ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెట్లు, దేవుని గుట్టపై అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు దేవుని గుట్టపై భక్తులు పర్యాటకులు రద్దీ పెరిగిన దృష్ట్యా ప్లాస్టిక ను దేవుని గుట్ట పరిసరాల్లో పడవేయకుండా చెత్తబుట్టలో వేసేందుకు చెత్త బుట్టలను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవస్థాన కమిటీ పాలక మండలిసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలి



కలెక్టర్ దివాకర టీఎస్ అంగీకరించిన రైస్ రైస్ మిల్లర్స్

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈవానాకాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కోరిక మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఏకగ్రీవంగా అంగీకరించింది.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్‌జీతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 -25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సీఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలను, వీటన్నింటిపై ఇదివరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంతవరకు 2024-25 దాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో, సీఎంఆర్ పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్ల తరపున మాట్లాడుతూ సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్‌పోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకురాగా, వీటన్నింటిపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్‌లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లర్లు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జీలు, మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈసమావేశంలో ఆర్‌డీవో వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజుల్ హుస్సేనీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, ఎల్‌డీ ఎం జయ ప్రకాష్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలి

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యురాలు బాల లక్ష్మిలకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ములుగు



కల్లు గీత కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చూడాలని కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. బీసీ కమిషన్ రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం ఉమ్మడి జిల్లాల బీసీ కమిషన్ పర్యటన హన్మకొండ కలెక్టర్ ఆఫీస్‌లో జరిగింది. ఈసం దర్భంగా కేజీకేఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 560 జీవో ప్రకారం తాటి చెట్ల పెంపకానికి ప్రతి సోసైటీకి 5 ఎకరాల భూమి కొని ఇవ్వాలని నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వత్తి చేస్తున్న కల్లు గీత సోసైటీ లను పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు అందించాలని, వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికునికి, ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా సెఫ్టీ మోకులు అందించాలని, దశల వారీగా మద్య నిషేధం అమలు చేయాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ప్రతి గీత కార్మికునికి బైక్ ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా వత్తి పింఛన్ మంజూరు చేయాలని, గీత కార్మికులు ఎదర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్‌కి ఇచ్చిన వినతిపత్రంలో శ్రీనివాస్ గౌడ్ కోరారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటిడిఏ



మారుమూల గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గ్రామ స్తులతో చర్చించి సమ స్యలను పరిష్కరించే దిశలో ఏటూరు నాగారం పోలీస్ శాఖ పయనిస్తుందని ఎస్సై తాజోద్దీన్ తెలి పారు. శనివారం మండలంలోని పక్కాపురం గ్రామంలో గ్రామ స్తులతో కలిసి ఎస్సై గ్రామసభ నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలను అనుసరించి సీఐ శ్రీనివాస్ అనుమతి మేరకు గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాగా పక్కాపురంలో సైడ్ కాలువలు రోడ్ మరమ్మతులు మంచినీటి సౌకర్యం లేకపోవడం కరెంటు కోత తీవ్రంగా ఉంటుందని గ్రామం నుండి ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని అదేవిధంగా యువత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడానికి ఆర్డిఓతో మాట్లాడి లైసెన్స్ మేళా నిర్వహించేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి కూడా అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్టాలపై దుకాణాల యాజమానులు అవగాహన కలిగివుండాలి

నవతెలంగాణ-ములుగు

బాల కార్మికుల చట్టాలగురించి దుకాణాల యాజమానులు అవగాహన కలిగివుండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్‌తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారంగా శనివారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా ములుగు పట్టణం లో ఉన్న హీరో బైక్ మెకానిక్ షోరూమ్, మెకానిక్ షెడ్డు లలో బాలకార్మికులను పనిలో చేర్చుకొవద్దని వారితో పని చేయించడం నేరమని, బాల కార్మికుల చట్టాల గురించి షాప్ యాజమాన్యం వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కాటాపూర్‌లో విద్యుత్‌కు అంతరాయం

ఎన్‌పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్‌రావు





నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ఫీడర్ మీదుగా మంగపేట మండల కేంద్రానికి కొత్తగా వేస్తున్న 33 కేవీ లైన్ల పనుల నిమిత్తం నేడు(ఆదివారం) కాటాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో ని గ్రామాలలో, మంగపేట మండలంలోని మల్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ములుగు జిల్లా ఎన్‌పీడీసీఎల్ ఫుల్సన్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా తెలిపారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్ట్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



గంజాయి సేవిస్తున్న ముగ్గురిని ఎల్కతుర్తి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. ఎల్కతుర్తి మండలం సూరారం ఎల్లమ్మ టెంపుల్ వద్ద, యువకులు గంజాయి సేవిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో, ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, పోలీసులు శనివారం ఉదయం దాడులు నిర్వహించారు. దాడుల్లో సూరారం విలేజ్ కు చెందిన కుర్ర అభినేష్, మొలుగూరి నవీన్, ఛత్తీస్‌గఢ్ కు చెందిన వలస కూలీ సంతోష్ కుమార్ సాహూ, గంజాయి తాగుతుండగా చాకచక్యంగా పట్టుకున్నారు. వారిని శనివారం రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ముగ్గురిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై గోదరి రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, విఠల్, బక్కయ్యను సీఐ అభినందించారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుల్ రాజన్న, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప పాల్గొన్నారు.

వర్గీకరణ అమలయ్యే వరకు పోరాడాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఎస్సీ ల వర్గీకరణ అమలు అయ్యే వరకు మాదిగలు పోరాడాలని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారంలో సంగాల విక్టరీ బాబు అధ్యక్షతన మాదిగ,మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిదిగా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేయగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడవడం జరిగింది. ఆగస్టు ఒకటో తారీకున వచ్చినటువంటి జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది కానీ కమిటీల పేరా కాలయాపన చేస్తున్నారన్నారు. మాదిగలమంతా మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నాయకులు మేకల రమేష్,బోడ యుగేందర్,రాజరాపు భిక్షపతి, నరేష్,తాళ్ల రమేష్, కోటేశ్వర్, కిషన్, శోభనబాబు, పరమేష్, అశోక్, రమేష్ ,రేణుకుంట్ల సురేష్,పెండ్యాల వీనసు, ప్రశాంత్,పుట్ట భిక్షపతి, రమేష్,సుధాకర్, పాలు,సనత్, అఖిల్, నాగరాజు, రాకేష్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా చింతగట్టు లోని కె.ఎల్.ఎన్ గార్డెన్ లో ఈనెల 4న జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని మాదిగ విద్యార్థుల వేదిక కేయూ నాయకులు డాక్టర్ మంద వీరస్వామి అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు గత ఆగస్టు 1 తేదీన ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ జరపాలని తీర్పు ఇచ్చిందని దానిని అమలు జరపకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచాలని దాని కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఈ నెల 4వ తేదీన చింతగట్టు లోని కెఎల్ఎన్ వేడుకల మందిరంలో జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళన సభకు పెద్ద ఎత్తున విద్యార్థులు డాక్టర్లు లాయర్లు ప్రొఫెసర్లు మేధావులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థుల వేదిక నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య ఆకులపెల్లి కుమారస్వామి అలువాల కార్తిక్ అరూరి రంజిత్, ఒడ్డెపెల్లి మధు బొట్ల మనోహర్అంబాల కిరణ్ కేతపాక ప్రసాద్ మసాని ప్రదీప్ దుపాకి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉత్తర తెలంగాణ మహిళా కళాకారుల కన్వీనర్ వైద్యుల రజిత శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు కీలక పాత్ర పోషించారని, గత ప్రభుత్వం కళాకారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 5 న వరంగల్ రైల్వే స్టేషన్, బాపూజీ హాల్లో ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా ఉద్యమ కళాకారుల సదస్సులో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

మిత్రుని చికిత్స కోసం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర

అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన మిత్రులు దామెర మండల కేంద్రానికి చెందిన కదం రవి గతంలో గుండెజబ్బుతో బాధపడగా వైద్యులు బైపాస్ సర్జరీ చేశారు. కో లుకుంటున్న సమయంలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చికిత్స పొందుతున్నాడు. చికిత్స కోసం రవి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు ఈ నేపథ్యంలో విషయం తెలిసిన మిత్రులు తనతో పాటు డిగ్రీ చదివే రోజుల్లో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న స్నేహితులు తన చికిత్స కోసం 50.800 రూపాయలు జమచేసి శనివారము ఫోన్ పే ద్వారా అందించారు. సహాయం అందించిన వారిలో మాజీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సీతారాం నాయక్, ప్రొఫెసర్ బాలస్వామి వాలంటీర్లు ప్రియా ప్రసన్న, సునీల్ కుమార్, శ్రీనివాస్, నరసింహ ప్రవీణ్, రఘుపతి రెడ్డి, అరవింద్ తదితరులు ఉన్నారు. సహాయం అందించిన గురువులకు స్నేహితులకు రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫాక్స్‌కాన్ కంపెనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా కిట్స్ విద్యార్థులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



వరంగల్ కిట్స్ కళాశాలలో పూల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా హైదరాబాద్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఫాక్స్‌కాన్ లో 64 మంది కిట్స్ వరంగల్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఫాక్స్‌కాన్, కిట్స్ వరంగల్ నుండి పూల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా మొత్తం 64 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఫాక్స్‌కాన్ హైదరాబాద్‌లోని ఫెసిలిటీలో 500 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెడుతోంది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఎం ఎన్ సి లు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ల ద్వారా మా ఇన్‌స్టిట్యూట్ నుండి ప్రతిభా వంతులైన మానవశక్తి వనరులను నియమించుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు డేటాసైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ ఆధారిత ప్రాసెస్ ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్ వంటి సరికొత్త సాంకేతిక రంగాలలో శిక్షణ పొందుతున్నారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఎంఎన్‌సీలో జిఈ, హెయిర్, చబ్ ఇండియా, కాగ్నిజెంట్, మొదలగు వాటి తో పాటు ప్రముఖ ఐటి కంపెనీ లు ప్రాంగణ నియామకాలు చేపట్ట డానికి సిద్ధంగా ఉన్నాయి. రాబోయే ఈ డ్రైవ్‌లలో విద్యార్థులు తమ సీనియర్లను అనుకరిస్తు నైపుణ్యభివద్ధి నిరంతర ప్రక్రియ గా చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, రాజ్యసభ, ఫార్మర్ ఎంపి, కిట్స్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, వి. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, డీన్ ట్రైనింగ్, ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై. పురందర్, టిపిఓ డాక్టర్ టి. చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ. కిరణ్ కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపిక అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

సీతంపేటలో దీపావళి బతుకమ్మ సందడి

జోడెద్దుల ప్రతిమల నిమజ్జనం
నేడు దీపావళి బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



భారతదేశం లోనే దీపావళి రోజున బతుకమ్మ ఆడడం సీతంపేట గ్రామ నేతకాని కులస్తుల ప్రత్యేకత. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామ నేతకాని కులస్తులు దీపావళి పండుగ రోజున బతుకమ్మ ఆడడం ఇక్కడ పూర్వం నుండి వస్తున్న ఆచారం.మూడు రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలకు గ్రామానికి చెందిన నేతకాని కులస్తులు ఎక్కడ స్థిర పడ్డా పండుగ రోజు గ్రామానికి చేరుకున్నారు.గ్రామంలోని నేతకాని కులస్తులు, వారి బంధువులతో పండుగ ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నారు.

జోడెద్దుల ప్రతిమల నిమజ్జనం ...

కేదారీశ్వరస్వామి వ్రతంతో ప్రారంభమైన ఈ వేడుకలలో పురుషులు ఊరు శివారులోని కుంటలోని బంక మట్టితో తయారు చేసిన ప్రతిమలను తయారు చేశారు. ఇంట్లో రక రకాల పిండి వంటలతో తయారు చేసిన నగలు (నాగళి, కోల, దుత్తలు, గొడుగు) వంటి వ్యవసాయ పనిముట్లను జోడెద్దులకు అలంకరించి కుటుంబ సభ్యులంతా కలిసి కేదారీశ్వరస్వామి వ్రతం పూర్తి చేశారు.శనివారం మగవారు మాత్రమే ప్రత్యేకంగా అలంకరించిన నగలతో కూడిన ప్రతిమలను కోలాటాలతో ఊరేగింపుగా బయలుదేరి ఊరు శివారులోని కుంటకు చేరుకొని జోడెద్దుల ప్రతిమలను నిమజ్జనం చేశారు.

నేడు దీపావళి బతుకమ్మ

దసరా పండుగరోజు మహిళలు బతుకమ్మ ఆడడం ఒక ప్రత్యేకత అయితే, హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో దీపావళి రోజున బతుకమ్మ ఆడడం నేతకాని కులస్తుల ప్రత్యేకత.దీంతో ఈ పండుగకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రోజు మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ ను ఊరు శివారులోని చెరువులో నిమజ్జనం చేస్తారు. దీంతో మూడురోజుల దీపావళి బతుకమ్మ సందడి నేటితో ముగుస్తుంది.

సమగ్ర కులగణనతో వెనుకబడినవారికి న్యాయం

పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాజ్యాంగ పదవులు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం కులగణన ద్వారానే సాధ్యమవుతుందని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం , జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలంలో 1872,1901, 1911, 1921,1931ల్లో కులగణన జరిగిందన్నారు. 76 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో పాలకులు స్వార్థంతో కులగణన మానేసి జనగణన మాత్రమే చేస్తున్నారని ధ్వజమెత్తారు, 2014లో కులగణన పేరుతో గద్దెనెక్కిన మోదీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా జనగణన కూడ చేయడం లేదని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ కూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అట్టడుగున ఉన్న కులాలను గుర్తించి, ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా గుర్తింపు తేవడానికి కులగణనకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టాడాన్ని స్వాగతించారు. రేవంత్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సమగ్ర కులగణన సర్వే శాస్త్రీయంగా అధ్యయనం ,గణాంకాలు చేయాలని, అప్పుడే ఈడబ్ల్యూఎస్ లోని పేదలకు, బీసీ, ఎంబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం జరిగేందుకు సర్వే దోహదపడుతుందని ప్రభుత్వ సిబ్బందికి విన్నవించారు. ఈ కుల గణన యజ్ఞంలో పార్టీలకతీతంగా యువత గుర్తించి, నమోదు అయ్యేవిధంగా సహకరించాలని, కుల గణన లో తెలంగాణ రోల్ మోడల్ గా నిలవాలని, పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్, బిక్కు నాయక్, మోతే చిరంజీవి, నీలం ప్రనూప్ తదితరులు పాల్గొన్నారు.